



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 277 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 13 జూన్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 277 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 13 JUNE 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur






- గుజరాత్ లోని అహ్మదాబాద్ మేఘానీ నగర్ వద్ద ఘటన
- లండన్ వెళ్తున్నఫ్లైట్ టేకాఫ్ అవుతుండగా కూలిన విమానం
- మెడికల్ కాలేజీ మెస్, నివాసాలపై పడ్డ ఫ్లైట్
- పరిసరాల్లో దట్టమైన పొగలు.. కొనసాగుతున్న రెస్క్యూ
- సహాయ చర్యల్లో 24 అంబులెన్సులు.. ఆస్పత్రికి బాధితులు

# కుప్పకూలిన విమానం

## 242 మంది దుర్మరణం

**230 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది.. ఇద్దరు పైలట్లు**

వివరాలు 2లో..

- విమాన ప్రమాదం హెల్ప్ లైన్ నంబర్లు
- ఎయిన్ఇండియా 1800 5691444
- అహ్మదాబాద్ పోలీస్ 07925620359

**ప్రయాణికుల వివరాలు**

- 169 మంది భారతీయులు
- 53 బ్రిటీషర్స్
- ఏడుగురు పోర్చిగీస్
- ఒకరు కెనడియన్
- పది మంది సిబ్బంది



**ఒకే ఒక్కడు... విమాన ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డాడు... కానీ...!**

- అహ్మదాబాద్‌లో కుప్పకూలి మంటల్లో చిక్కుకున్న ఎయిర్ ఇండియా విమానం
- టేకాఫ్ అయిన కొద్దిసేపటికే జరిగిన ఘోర దుర్ఘటన
- విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ, ఆచూకీ కోసం గాలింపు
- ప్రాణాలతో బయటపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విశ్వాస్ కుమార్
- ఆత్మీయుల సమాచారం కోసం ఆసుపత్రి వద్ద బంధువుల దీనస్థితి

## విమాన ప్రమాదం.. మాటలకందని విషాదం: రాష్ట్రపతి ముర్ము, మోదీ దిగ్భ్రాంతి



పెన్ పవర్ డెస్క్: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అవసరమైన సహాయక చర్యలు అందించాలని కేంద్ర మంత్రులను ప్రధాని ఆదేశించారు. "అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం గురించి తెలిసి తీవ్రంగా కలత చెందాను. ఇది హృదయ విదారకర ఘటన. దీనిపై మాటలు రావట్లేదు. ఈ క్లిష్ట సమయంలో దేశం బాధితులకు తోడుగా నిలుస్తుంది" – రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

వివరాలు 2లో..

## ఏడాదిలో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం ప్రారంభమైంది

- మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉందన్న మంత్రి
- గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో తీసుకువచ్చామని వ్యాఖ్య
- దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నామన్న మంత్రి
- బాబు సూపర్ సిక్స్ లో 'తల్లికి వందనం' హామీ నిలబెట్టుకున్నామని వెల్లడి
- సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి అన్న లోకేశ్
- ప్రజల ఆశలు నెరవేర్చే బాధ్యత తమపై ఉందని వ్యాఖ్య
- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై మంత్రి నారా లోకేశ్ విలేకరుల సమావేశం



వివరాలు 2లో..

## బాధ్యత లేకుండా వేలమందిని వెంటేసుకుని వెళ్లి పొదిలిలో హంగామా చేశారు

- కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం
- వైసీపీ కుట్రలతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని చూస్తోందని ఆరోపణ
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం
- అమరావతిపై వ్యాఖ్యలు, పొదిలి ఘటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం
- ఇప్పటివరకు తన మంచితనమే చూశారని, ఇకపై ఉపేక్షించబోనని తీవ్ర హెచ్చరిక
- పొగాకు రైతులకు క్వింటాకు రూ.12 వేలు ఇస్తున్నామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం నాడు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా భద్రత, శాంతిభద్రతలకు ఎవరు విఘాతం

వివరాలు 2లో..

## మానసికంగా చచ్చిపోయాను పేర్ని నేని కంటతడి



- తన కుటుంబాన్ని వేధిస్తున్నారన్న పేర్ని నాని
- నమ్మిన వ్యక్తే తనను మోసం చేశాడని ఆవేదన
- తన పరిస్థితి పగవాడికి కూడా రాకూడదని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తనను, తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు కృష్ణా జిల్లాలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు

వివరాలు 2లో..

## రోడ్డు పక్కన ఓ బిల్డింగ్ ను చూసి ఆశ్చర్యపోయిన రఘురామ... కూల్చివేతకు ఆదేశాలు!

- పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులో 16 గజాల్లో మూడంతస్తుల భవనం
- అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టిన రిటైర్డ్ ఉద్యోగిని
- సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో గుర్తించిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు
- నిబంధనలకు విరుద్ధమని తేల్చిన గ్రామ కార్యదర్శి
- వెంటనే కూల్చివేయాలని అధికారులకు డిప్యూటీ స్పీకర్ ఆదేశం

పెన్ పవర్ డెస్క్:పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండల కేంద్రంలో కేవలం 16 గజాల స్థలంలో నిర్మించిన మూడంతస్తుల భవనం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన ఈ కట్టడంపై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే దాన్ని కూల్చివేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే, పాలకోడేరులోని మంగయ్య చెరువు సమీపంలో ఓ రిటైర్డ్ ఉద్యోగిని అయిన చంద్రావతి 16 గజాల స్థలంలో రెండు అంతస్తుల భవనం నిర్మించి, దానిపై రేకులతో మరో అంతస్తును ఏర్పాటు చేశారు. గురువారం పాలకోడేరులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన డిప్యూటీ స్పీకర్

వివరాలు 2లో..



## రోజా, వైసీపీ కలిసి నాకు అక్రమ సంబంధాలు అంటగట్టారు




- సీఎం చంద్రబాబుకు మద్దతిస్తున్నారన్న రోజా వ్యాఖ్యలపై షర్మిల ఆగ్రహం
- రోజా ఆరోపణలను తీవ్రంగా ఖండించిన పీసీసీ చీఫ్
- తనకు, విజయమ్మకు వైకాపా అక్రమ సంబంధాలు అంటగట్టిందని ఆవేదన
- రక్త సంబంధమే తనపై విష ప్రచారం చేసిందని వ్యాఖ్య
- విజయమ్మను పార్టీ నుంచి పంపినప్పుడే వైసీపీ పతనం మొదలైందని విమర్శ
- రాష్ట్ర సమస్యలపై పోరాటాలకే తన మద్దతు ఉంటుందని స్పష్టం

పెన్ పవర్ డెస్క్:సీఎం చంద్రబాబుకు తాను మద్దతు పలుకుతున్నా నంటూ వైసీపీ నేత రోజా చేసిన వ్యాఖ్యలపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ, రోజాపై నిప్పులు చెరిగారు. రోజా ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. వైసీపీ నేతలు తనపై, తన తల్లి విజయమ్మపై గతంలో చేసిన

వివరాలు 2లో..

## విమాన ప్రమాదం.. భారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన టాటా గ్రూప్!



వివరాలు 2లో..

- అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద బాధితులకు టాటా గ్రూప్ అండ
- మృతి చెందిన ప్రతి ఒక్కరి కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ప్రకటన
- క్షతగాత్రుల పూర్తి వైద్య ఖర్చులను తామే భరిస్తామని వెల్లడి

## ఎడిటర్ వ్యూ

# షర్మిలకు సొంత పార్టీలో సెగ.. కానీ హైకమాండ్ పట్టించుకోకపోవడానికి రీజన్ ఇదేనా?

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలకు సొంత పార్టీ నేతల నుంచి సెగ పుడుతుంది. వైఎస్ షర్మిల వ్యవహారశైలి నేతలకు ఎవరికీ నచ్చడం లేదు. ప్రాంతీయ పార్టీ తరహాలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లోనూ అంతా తాను చెప్పినట్లే నడుచుకోవాలనుకోవడమే ఆమెకు సొంత పార్టీలో శత్రువుల సంఖ్య పెంచేలా చేస్తుంది. వైఎస్ షర్మిల కేవలం ఒక అజెండాతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్పష్టంగా అర్ధమవుతుందని నేతలు అభిప్రాయపడుతున్నారు. కేవలం జగన్ తో పాటు ఆ పార్టీ నేతలపై నిత్యం విమర్శలు చేస్తూ కాలంగడిపేస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం వదిలేసి అధికారంలోని లేని పార్టీపై విమర్శలు చేయడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ మరింత ఓటు బ్యాంకు కోల్పోయే ప్రమాదముందని ఇప్పటికే హైకమాండ్ కు ఫిర్యాదులు వెళ్లాయి.

### అధికార పార్టీని ఏమనకుండా...

వైఎస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు విమ్మలు చేస్తే ఎవరూ పట్టించుకోరు. కానీ అధికారంలో లేనప్పుడు కూడా విమర్శలు చేయడం, ప్రస్తుత ప్రభుత్వానికి అనుకూలంగా మారుతున్నట్లు కాదా? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. కూటమితో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకున్నారన్నవిషయాన్ని వైఎస్ షర్మిల గమనిస్తున్నారా? అని నిలదీస్తున్నారు. జగన్ ను ఇప్పుడు తిట్టిపోసినంత మాత్రాన ప్రయోజనం ఏముంటుందని, బీజేపీతో కలసి నడుస్తున్న టీడీపీపై విమర్శలు చేయాల్సిన పరిస్థితుల్లో కేవలం జగన్ ను ఆ పార్టీ నేతలను టార్గెట్ చేయడం వైఎస్ షర్మిల అజెండా ఏంటో స్పష్టంగా తెలుస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు కూడా అంటున్నారు.

### అంతంత మాత్రంగా ఉన్న...

ఇప్పటికే అంతంత మాత్రంగా ఉన్న కాంగ్రెస్ ఓటు బ్యాంకు వైఎస్ షర్మిల వ్యవహారశైలితో మరింత దిగజారిపోయే అవకాశముందన్న హెచ్చరికలు చేస్తున్నారు. గతంలో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎందరో పీసీసీ చీఫ్ లు ఉన్నప్పటికీ ఇలా వ్యవహరించలేదని, వైఎస్ బిడ్డగా జనంలోకి వచ్చిన షర్మిల రాజకీయం చేయడం మానేసి కుటుంబ సభ్యులపై కసి తీర్చుకోవడానికి పదవిని అడ్డంపెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు హస్తం పార్టీ నుంచి వినిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కూడా ఏమీ లేని చోట ఏం చర్యలు తీసుకుంటామన్న ధోరణిలో ఉన్నారు. ఇటీవల షర్మిలపై సుంకర పద్మశ్రీ సమరాన్ని చేపట్టారు. షర్మిలకు కుటుంబ తగాదాలే తప్ప పార్టీ పట్టలేదని జిల్లాలు తిరిగి ఆరోపిస్తున్నారు.

### షర్మిలకు వ్యతిరేకంగా...

ఏఐసీసీ మెంబర్ గా ఉన్న సుంకర పద్మశ్రీ జిల్లాల్లో పర్యటిస్తూ వైఎస్ షర్మిల కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల నుంచి సంతకాలను కూడా సేకరిస్తున్నారు. కూటమి అందించిన స్క్రిప్ట్ ను చదువుతూ షర్మిల విమర్శలు చేస్తున్నారని, అధికార పార్టీని ప్రశ్నిచకుండా ప్రతి పక్ష పార్టీని ప్రశ్నించడమేంటని సుంకర పద్మశ్రీ నిలదీస్తున్నారు. అయితే వైఎస్ షర్మిల మాత్రం వీటిని కూడా లెక్క చేసే పరిస్థితుల్లో లేరు. తాను అనుకున్నట్లుగానే పార్టీని నడపాలన్న ఉద్దేశ్యం ఆమెలో కనిపిస్తున్నట్లుంది. కాంగ్రెస్ అధినాయకత్వం కూడా పెద్దగా ఏపీ రాజకీయాలపై దృష్టి పెట్టకపోవడం, ఏపీకి ఎవరినీ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జిని నియమించకపోవడం బట్టి చూస్తుంటే షర్మిల విషయంలో చర్యలు ఉండకపోవచ్చంటున్నారు. కానీ అదే జరిగితే పార్టీకి మరింతనష్టం చేకూరుతుందన్న విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి.

# కుప్పకూలిన విమానం 242 మంది దుర్మరణం

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన వెంటనే కుప్పకూలింది. ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ 171 విమానం... బోయింగ్ 787 రకానికి చెందినది. ఇది అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి రన్‌వే 23 మీదుగా మధ్యాహ్నం 1:39 గంటలకు లండన్ గ్యాట్‌విక్ విమానాశ్రయానికి బయలుదేరింది. విమానంలో ఇద్దరు పైలట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బంది, 230 మంది ప్రయాణికులు సహా మొత్తం 242 మంది ఉన్నట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఒక ప్రకటనలో తెలిపింది. ప్రమాదానికి కొద్ది నిమిషాల ముందు విమానం నుండి 'మేడే కాల్' జారీ అయినట్లు డీజీసీఏ వెల్లడించింది. ప్రాణాపాయకరమైన అత్యవసర పరిస్థితిని సూచించడానికి అంతర్జాతీయంగా రేడియో కమ్యూనికేషన్ల ద్వారా ఉపయోగించే అత్యవసర ప్రక్రియనే 'మేడే కాల్' అంటారు. అయితే, ఈ 'మేడే కాల్'కు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) నుండి ఎలాంటి స్పందన రాలేదని డీజీసీఏ పేర్కొనడం గమనార్హం.

**టేకాఫ్ అయిన ఐదు నిమిషాలకే దుర్ఘటన**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలింది. ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం ఏఐ171, అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మధ్యాహ్నం 1:38 గంటలకు లండన్ గ్యాట్విక్‌కు టేకాఫ్ అయింది. అయితే, గాల్లోకి ఎగిరిన కేవలం ఐదు నిమిషాల వ్యవధిలోనే విమానం కుప్పకూలింది. ప్రమాద వార్త తెలియగానే సహాయక బృందాలు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. విమానం కూలిపోతున్న దృశ్యాలు కొన్ని ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. అవి చూపరులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి.ఈ దుర్ఘటనపై ఎయిర్ ఇండియా ఒక ప్రకటన విడుదల చేసింది. "ప్రమాద సమయంలో విమానంలో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయ పౌరులు, 53 మంది బ్రిటిష్ పౌరులు, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులు, ఒక కెనడియన్ జాతీయుడు ఉన్నారు" అని ఎయిర్ ఇండియా తెలిపింది. "గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలిస్తున్నాం" అని పేర్కొంది.

ప్రయాణికుల బంధువులు, కుటుంబ సభ్యుల సమాచారం కోసం ప్రత్యేకంగా ఒక హాట్‌లైన్ నంబర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు ఎయిర్ ఇండియా వెల్లడించింది. "మరింత సమాచారం అందించేందుకు 1800 5691 444 అనే ప్రత్యేక ప్యాసింజర్ హాట్‌లైన్ నంబర్‌ను ఏర్పాటు చేశాము," అని పూర్తిస్థాయి సేవలందించే ఈ విమానయాన సంస్థ తన ప్రకటనలో జోడించింది. ఈ ప్రమాదం నేపథ్యంలో అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి అన్ని విమాన సర్వీసులను తదుపరి ప్రకటన వెలువడే వరకు తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది.కాగా, ప్రమాదం జరిగిన తీరు చూస్తే, విమానంలోని వారు బతికి బయటపడే అవకాశాలు స్వల్పం అని తెలుస్తోంది. ప్రస్తుతం సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి.

# బాధ్యత లేకుండా వేలమందిని వెంటేసుకుని వెళ్లి పొదిలిలో హంగామా చేశారు

- మొదటి పేజీ తరువాయి

కలిగించినా చూస్తూ ఊరుకునేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందే కాకుండా, ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. "ఇప్పటివరకూ నా మంచితనం మాత్రమే చూశారు. ఇకపై ఉపేక్షించేది లేదు" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

"సమస్యలను అధిగమించడానికి మేము ప్రయత్నిస్తుంటే, రాక్షసుల మాదిరిగా రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని, శాంతిభద్రతల సమస్యలు సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయాలని రకరకాల విన్యాసాలు చేస్తున్నారు" అని చంద్రబాబు అన్నారు. నేరాలు, ఘోరాలు చేసే వారికి కొందరు అండగా నిలుస్తున్నారని, అలాంటి వారికి ప్రజలు ఎందుకు మద్దతివ్వాలని ఆయన ప్రశ్నించారు.అమరావతిపై వైసీపీ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, "దేవతల రాజధాని అమరావతిని వేశ్యల నగరమా? ఎంత అహంకారం ఉంటే ఇలాంటి మాటలు మాట్లాడతారు?" అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే పొదిలిలో గొడవలు సృష్టించారని, అక్కడ మహిళలపై రాళ్లదాడి చేశారని ఆరోపించారు. తెనాలిలో గంజాయి బ్యాచ్‌ను పరామర్శించడంపైనా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "బాధ్యత లేకుండా వేల మందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారు. గూండాలను తీసుకెళ్లి మహిళలపై దాడి చేసి రౌడీయిజం చేస్తారా? ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకే పరిమితం చేసినా మీకు ఇంకా బుద్ధి రాలేదా?" అని జగన్ ను నిలదీశారు.

పొగాకు రైతులకు తమ ప్రభుత్వం క్వింటాకు రూ.12 వేల ధర కల్పిస్తోందని చంద్రబాబు తెలిపారు. అయితే, బాధ్యత లేకుండా వేలాది మందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారని విమర్శించారు."శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోను. ప్రజల భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. రౌడీయిజం చేసి పెత్తనం చెలాయించాలనుకుంటే అలాంటి ఆటలు సాగనివ్వను" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# రోజా, వైసీపీ కలిసి నాకు అక్రమ సంబంధాలు అంటగట్టారు

- మొదటి పేజీ తరువాయి

దారుణమైన ప్రచారాన్ని గుర్తుచేసుకుంటూ ఆవేదన చెందారు."రోజా, వైసీపీ కలిసి నాకు అక్రమ సంబంధాలు అంటగట్టారు. నా రక్త సంబంధమే నా మీద విష ప్రచారం చేసింది. నేను వైఎస్సార్‌కే పుట్టలేదని దారుణంగా ప్రచారం చేశారు. విజయమ్మకు నేను అక్రమ సంతానం అని కూడా ప్రచారం చేశారు. మీరు చేసిన ఇలాంటి అసభ్యకరమైన వ్యాఖ్యల వల్ల నేను ఎంతగా మానసిక క్షోభ అనుభవించి ఉంటానో ఆలోచించండి" అంటూ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో తన సోదరుడు కష్టాల్లో ఉన్నారని తెలియగానే, రక్త సంబంధానికి విలువ ఇచ్చి 3,200 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేశానని షర్మిల గుర్తుచేశారు. "మీరు మనుషులు కాదు. రక్త సంబంధం గురించి మాట్లాడటానికి మీకు సిగ్గుండాలి. విజయమ్మను పార్టీ నుంచి

బయటకు పంపిన రోజే మీ పతనానికి పునాది పడింది. ఇప్పటికైనా మీరు బుద్ధి తెచ్చుకోవాలని కోరుతున్నాను" అని వైసీపీ నేతలను ఉద్దేశించి షర్మిల ఘాటుగా వ్యాఖ్యానించారు.రాష్ట్ర సమస్యలపై జరిగే ప్రజా పోరాటాలకు మాత్రమే తన మద్దతు ఉంటుందని షర్మిల స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా, ప్రజల పక్షాన నిలబడతానని ఆమె పునరుద్ఘాటించారు. షర్మిల వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# ఏడాదిలో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం ప్రారంభమైంది

సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కూటమి పాలన ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ఉండవల్లి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... ప్రజలు, ప్రజాస్వామ్యం గెలిచి ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తిచేసుకుంటున్నాం. సుపరిపాలనలో తొలి అడుగు పడింది. విధ్వంస పాలన నుంచి ఏకంగా వికాసం వైపు మన ప్రభుత్వం ప్రయాణం ప్రారంభించింది. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వంలో ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. ఉద్యోగాల విషయంలో మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు ప్రజా ప్రభుత్వం భర్తీ చేస్తోంది. డీఎస్సీని ఎట్టిపరిస్థితుల్లో ఆపాలని ప్రతిపక్ష పార్టీ సుమారు 24 కేసులు వేసింది. ఈ రోజుతో 24వ కేసు కూడా సుప్రీంకోర్టులో డిస్మిస్ అయింది. అవన్నీ తట్టుకుని డీఎస్సీ ప్రక్రియను పూర్తిచేస్తున్నాం.

**గడచిన పదేళ్లలో రాని పెట్టుబడులు ఏడాదిలో తీసుకువచ్చాం**

గడచిన పదేళ్లలో రానిపెట్టుబడులు ఈ ఏడాది కాలంలో తీసుకురావడం జరిగింది. రూ. 9.5 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 8.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ఒప్పందాలు కుదుర్చుకోవడం జరిగింది. ఇవన్నీ వివిధ దశల్లో ఉన్నాయి. డొమెస్టిక్ ఇన్వెస్ట్ మెంట్స్ లో ఏపీ భారతదేశంలోనే నెంబర్ వన్ గా ఉంది. 16శాతం పెట్టుబడులు ఏపీకి వచ్చాయి. ఇందులో భాగంగా టీసీఎస్, ఎల్జీ, ఎన్టీపీసీ గ్రీన్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్, రిలయన్స్ రెన్యూ పవర్ లాంటి సంస్థలు ఈ రోజు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంది కనుకనే విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడుకోగలిగాం. రైల్వేజోన్ సాధించాం. అలాగే భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి.

**దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం**

ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం. వృద్ధులకు రూ.వెయ్యి పెంచి రూ.4వేలు అందిస్తున్నాం. వికలాంగులకు రూ.3వేలు పెంచి రూ.6వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి ప్రతినెలా రూ.15వేలు అందిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా 203 అన్నా క్యాంటీన్లు తిరిగి ప్రారంభించడం జరిగింది. ఆగష్టు 15 నుంచి ఉచిత బస్సు పథకం కూడా అమలుచేస్తున్నాం. దీపం పథకం ద్వారా ఇప్పటికే 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ప్రజా ప్రభుత్వం తెలుగింటి ఆడపడుచులకు అందించడం జరిగింది. గ్యాస్ పథకంలో సవరణలు తీసుకువచ్చి సదరు నగదును మహిళల బ్యాంక్ అకౌంట్లకే నేరుగా బదిలీ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

**బాబు సూపర్ సిక్స్ లో తల్లికి వందనం హామీ నిలబెట్టుకున్నాం**

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా తల్లికి వందనం హామీ నిలబెట్టుకుంటున్నాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అమలుచేస్తామని చెప్పాం. హామీ ఇచ్చిన విధంగా జీవో విడుదల చేయడం జరిగింది. ఈ రోజు నుంచి నగదు తల్లుల అకౌంట్లలో జమచేయడం జరుగుతుంది. రూ.13వేలు తల్లుల అకౌంట్లలో పడతాయి. రూ.2వేలు పాఠశాలల్లో మెయింటెన్స్ గ్రాంట్ కింద ఖర్చు చేయడం జరుగుతుంది. తల్లికి వందనం కింద దాదాపు 60శాతం కుటుంబాలు ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువమంది పిల్లలు ఉన్నారు. వారికి ఇద్దరుంటే రూ.26వేలు, ముగ్గురుంటే రూ.39వేలు వస్తాయి. వారి అకౌంట్లలోనే నగదు జమచేయడం జరుగుతుంది. బాబు సూపర్ సిక్స్ లో మరొక హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవడం జరిగింది.

**సంక్షేమం, అభివృద్ధి అనేది కూటమి ప్రభుత్వానికి జోడెద్దుల బండి**

దేశంలో ఎవరూ చేయని విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజాప్రభుత్వం చేపట్టడం జరిగింది. సీఎం చంద్రబాబు నేతృత్వంలో సంక్షేమం, అభివృద్ధి అనేది ఈ ప్రభుత్వానికి జోడెద్దుల బండి. మాకు చాలా క్లియర్ మాండేట్ ఇచ్చారు. ఓ వైపు ఉద్యోగాలు, ఉపాధి, అభివృద్ధితో పాటు సంక్షేమం కూడా చేస్తూ.. ప్రజలు ఏ ఆశతో కూటమికి 94శాతం సీట్లు ఇచ్చి గెలిపించారో ఆ ఆశలు నెరవేర్చే బాధ్యత మాపై ఉంది" అని మంత్రి లోకేశ్ అన్నారు.

# రోడ్డు పక్కన ఓ బిల్డింగ్ ను చూసి ఆశ్చర్యపోయిన రఘురామ... కూల్చివేతకు ఆదేశాలు!

- మొదటి పేజీ తరువాయి

రఘురామకృష్ణరాజు దృష్టికి ఈ వింత నిర్మాణం వచ్చింది. ఇంత చిన్న స్థలంలో మూడంతస్తుల భవనం ఉండటంతో ఆయన ఆశ్చర్యపోయి, అధికారులను ఆరా తీశారు.ఈ భవన నిర్మాణానికి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని గ్రామ కార్యదర్శి గోపి డిప్యూటీ స్పీకర్‌కు వివరించారు. చంద్రావతి నిబంధనలకు విరుద్ధంగా ఈ నిర్మాణం చేపట్టారని తెలిపారు. దీంతో రఘురామకృష్ణరాజు అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అనుమతులు లేకుండా ఇంత పెద్ద నిర్మాణం జరుగుతుంటే ఏం చేస్తున్నారని

ప్రశ్నిస్తూ మండిపడ్డారు. ఈ అక్రమ కట్టడాన్ని తక్షణమే కూల్చివేయాలని ఆయన అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. డిప్యూటీ స్పీకర్ ఆదేశాలతో అధికారులు తదుపరి చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు.

# విమాన ప్రమాదం.. భారీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన టాటా గ్రూప్!

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ఎయిరిండియా యాజమాన్య సంస్థ టాటా గ్రూప్ అండగా నిలిచింది. ఈ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన టాటా గ్రూప్, మృతుల కుటుంబాలకు భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ప్రతి కుటుంబానికి కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు వెల్లడించింది. అంతేకాకుండా, ఈ ప్రమాదంలో గాయపడిన వారి వైద్య ఖర్చులన్నింటినీ తామే భరిస్తామని స్పష్టం చేసింది.ఈ మేరకు టాటా సన్స్ ఛైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ఓ ప్రకటన విడుదల చేశారు. "ఎయిరిండియా ప్రమాద ఘటన మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. ఈ బాధను మాటల్లో చెప్పలేకపోతున్నాం. ప్రమాదంలో ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం" అని ఆయన అన్నారు.

"ఈ విషాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి టాటా గ్రూప్ తరఫున రూ.1 కోటి అందజేస్తాం. గాయపడిన వారి వైద్య ఖర్చులను కూడా మేమే భరిస్తాం. వారి సంరక్షణ బాధ్యత కూడా మాదే. అంతేకాకుండా, బీజే మెడికల్ హాస్టల్ నిర్మాణానికి మా వంతుగా తోడ్పాటు అందిస్తాం" అని చంద్రశేఖరన్ తన ప్రకటనలో వివరించారు.

# విమాన ప్రమాదం.. మాటలకందని విషాదం: రాష్ట్రపతి ముర్ము, మోదీ దిగ్భ్రాంతి

- మొదటి పేజీ తరువాయి

"అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఈ విషాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ హృదయ విదారక ఘటన మాటలకందని విషాదం. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. సహాయక చర్యలపై మంత్రులు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా" – ప్రధాని నరేంద్ర మోదీ "విమాన ప్రమాదం వార్త వినగానే హృదయం ముక్కలైంది. బాధిత కుటుంబాల ఆవేదన వర్ణణాతీతం. ఈ క్లిష్ట సమయంలో ప్రతి క్షణం, ప్రతి క్షణం విలువైనదే. సహాయకచర్యలు వేగంగా జరగాలి. క్షేత్రస్థాయిలో ఎలాంటి సాయం చేయడానికైనా కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి" – కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీప్రమాదంపై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు.

**హృదయవిదారకం: బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్**

లండన్ గాట్విక్‌కు బయల్దేరిన విమానం ప్రమాదానికి గురైన ఘటనపై బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయని విచారం చెందారు. పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు.

**రంగంలోకి 'ఏఏఐబీ'**

విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ–171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# మానసికంగా చచ్చిపోయాను

- మొదటి పేజీ తరువాయి

వెలువడిన నాటి నుంచి, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే వరకు వైసీపీ కేడర్‌పై దాడులు చేయించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం మాయమాటలతో ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిందని పేర్ని నాని విమర్శించారు. జూన్ 4వ తేదీన గెలిచి 12వ తేదీ దాకా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయకపోవడానికి కారణం.. ఆ మధ్య రోజుల్లో వైసీపీ కార్యకర్తలపై దాడులు చేయడానికే అని ఆయన అన్నారు. టీడీపీ శ్రేణులు ఇష్టానుసారం రెచ్చిపోయాయని, జగన్ జెండా మోసిన ప్రతి కార్యకర్త ఇంట్లోకి జువ్వలు, టపాసులు కాల్చి ఇంట్లో వేసి పైశాచిక ఆనందం పొందారని, భౌతిక దాడులకు కూడా పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి నుంచి అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో సొంత టోల్ గేట్ పెట్టి డబ్బులు వసూలు చేశారంటూ కాకాణి గోవర్ధన్‌పై, బందరులో ఎవరో తలలు పగలుకొట్టారని కొడాలి నానిపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. తన మీద, తన భార్య మీద కూడా రేషన్ బియ్యం కేసు పెట్టారని నాని వాపోయారు.రేషన్ బియ్యం కేసుకు సంబంధించి పేర్ని నాని వివరణ ఇస్తూ, "నేను, నా అత్త మామలు కలిసి అద్దెకు ఇవ్వడానికి ఆ గోదాములు కట్టాం. నేను నమ్మిన వ్యక్తిని అక్కడ పెడితే... ప్రభుత్వ ఉద్యోగులు, అతను కలిసి తప్పు చేశారు. గోదాములు తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. బస్తాలు తరలింపులో తేడా వస్తుందని ఆ వ్యక్తి చెప్పాడు. తేడా వచ్చిన ఆ సొమ్ము కడతామని చెప్పాం. దీంతో జాయింట్ కలెక్టర్ లెటర్ రాసుకున్నారు. లెటర్ పైకి వెళ్లిన తర్వాతే అసలు కథ మొదలైంది" అని తెలిపారు. గోదాములో బియ్యం కొరత ఉంటుందని, ఫైన్ కట్టాలని జాయింట్ కలెక్టర్ చెప్పారని, రూ. కోటి 80లక్షలు కట్టాలని చెబితే, కోటి రూపాయలు అదే రోజు కట్టామని, మిగిలింది రెండు రోజుల్లో కడతామని చెప్పినా, అనూహ్యంగా అదే రోజు క్రిమినల్ కేసు పెట్టారని ఆయన వివరించారు. ఆంధ్రజ్యోతిలో వార్త వచ్చిందనే కారణంగానే కేసు పెట్టారని ఆరోపించారు. "22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పట్టుకున్నామని 'సీజ్ ద గోడౌన్' అన్నారు. కోర్టుకు వెళితే ఫైన్ కట్టించుకుని వదిలేయమని చెప్పింది" అని గుర్తు చేసుకున్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రభుత్వ విప్ దిగ్భ్రాంతి.

**గుమ్మలక్ష్మీపురం జూన్ 12 పెన్ పవర్:** ఈరోజు అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం టేకప్ అయిన కొద్ది నిమిషాల్లోనే కూలిపోయి, సివిల్ ఆస్పత్రి సమీపంలోని జనవాసాలపై పడింది. ఈ ఘోర ప్రమాదంలో విమానంలో ఉన్న 242 మంది ప్రయాణికులు, సిబ్బంది తీవ్రమైన ప్రమాదానికి గురయ్యారు. ఈ అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి.తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. ఇది అత్యంత దురదృష్టకరమైన ఘటన అని ఆమె అన్నారు.



# పెన్ పవర్

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

## గాంధీ నగరం పాలకేంద్ర నుంచి ర్యాలీ

కొత్తూరు జంక్షన్ లో మానవ హారం

కార్మికులకు కనీస వేతనం చట్టం అమలు చేయాలని

ఏ.ఐ.టీ.యూ.సి డిమాండ్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జూన్ 12 :** విశాఖ డైరీ లో పాల కేంద్రాల వద్ద 40 సంవత్స రాల నుండి పనిచేస్తున్న కార్యదర్శులకు హెల్ప ర్లకు కనీస వేతనం చట్టం అమలు చేయాలని ఏ.ఐ.టీ.యూ.సి. ఆధ్వర్యంలో కార్మికులు గాంధీ నగరం పాలకేంద్ర నుంచి ర్యాలీగా వచ్చి కొత్తూ రు జంక్షన్ లో మానవ హారం చేసి చోడవరం తహసీల్దార్ వారికి వినత పత్రం ఇస్తూ విశాఖ డైరీ యాజమాన్యం పాల కేంద్రాల్లో పనిచేస్తున్న కార్యదర్శులు మరియు హెల్పర్లకు కనీస వేతన చట్టం అమలు చేయ కుండా కార్మికుల యొక్క శ్రమ దోపిడి గురవుతున్నారు విశాఖ డైరీ యాజమాన్యం పైన చర్యలు చేపట్టాలన విశాఖ డైరీ పాలకేంద్రాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఈ.ఎస్.ఐ స్కీమును అమలు చేయాలని గతం లో పని చేసిన కార్మికులను ఆక్ర మంగాతొల గించి ఉన్నారని వాళ్లని విధుల్లోకి తీసుకోవా లని గ్రాడ్యుటి మంజూరు చేయాలని. డిమాండ్ చేస్తూ అనకాపల్లి జిల్లా కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వ ర్యంలో మండల రెవెన్యూ కార్యా లయం వద్ద నిరసన తెలియ జేసి ఎమ్మార్వో కి వినతిపత్రం సమర్పించి వెంటనే విశాఖ డైరీ యొక్క కార్మి కుల శ్రమ దోపిడి గురవుతా ఉన్నారని దీనిపైన ఉన్నతాధికారులతొ ఎంక్వైరీ చేయించి విశాఖ డైరీ యాజమాన్యం మరియు పాలకవర్గం పైన చర్యలు చేపట్టి విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో గంగు పాము కనకారావు, దాడి రామారావు,బోడ్డెడ ప్రసాద్ మరియు సుమారుగా 200 మంది కార్మికులు పాల్గొన్నారు

## వైద్య ఖర్చులకు "వాసుపల్లి"రూ. 10,000/- ఆర్థిక సాయం

- పేదల పాలిట మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమార్ ఆపన్న హస్తం
- హర్షం వ్యక్తం చేస్తున్న బాధితులు, దక్షిణ వైసీపీ క్యాడర్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 12 :** పేదల పాలిట ఆత్మబంధువుగా నిలిచే మాజీ ఎమ్మెల్యే దక్షిణ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ లిఓ పేద మహిళ వైద్యానికి రూ.10,000 ఆర్థిక సాయం చేసి మరోసారి తన సహృదయాన్ని చాటుకున్నారు. ఆశీలమెట్ట కార్యాలయంలో గురువారం తన సొంత నిధులతో పదివేల నగదును ఆమె బంధువు నక్కరాజు హరి కి అందజేశారు. వేటాల నూకలు అనే ఓ పేద మహిళకు గర్భాశయ సమస్యతో కంచరపాలెం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. మెడిసిన్ ఖర్చులకు వాసుపల్లిని సహాయం కోరగా తక్షణమే స్పందిం చి ఆర్థిక సాయం చేశారు ఆయన అందిస్తున్న సహాయ సహకారం పట్ల బంధువులు కృతజ్ఞత లు తెలియజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ పెరిగిన ధరలతో జీవనమే కష్టంగా ఉన్న పేదలకు ఆరోగ్య పరమై న సమస్యలను ఎదుర్కోవడం ఉన్న తాకట్టు పెట్టిన సరిపోవు అన్నారు. అటువంటి పేదల గుండె చప్పుడును విన్న డాక్టర్ రాజశేఖర్ ఆరోగ్యశ్రీ నీ ప్రవేశ పెడితే దానిని రెట్టింపు చేసి జగన్మోహన్ రెడ్డి కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు అందించారన్నారు. అంతేకాకుండా ఆసుపత్రిలో ఉన్న సమయంలో జీవన భృతిని అందజేసి ఆ పేద కుటుంబాలకు పెద్దన్నగా నిలిచారన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం పేదలకి జగనన్న అందించిన సంక్షేమానికి తూట్లు పొడుస్తున్నార ని మండిపడ్డారు. పేదవాడికి విద్య, వైద్యం, మౌలిక వసతులు కల్పించలేని చంద్రబాబు ప్రభుత్వానికి పాలించే అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, సౌత్ ఆర్ టి ఐ అధ్యక్షుడు బాపు ఆనంద్, సౌత్ బూత్ కమిటీ ప్రెసిడెంట్, 39వార్డు అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, ఎర్నిమాంబ ఆలయ చైర్మన్ లండా రమణ, సౌత్ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ప్రెసిడెంట్

బేవర మహేష్, దక్షిణ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్,గనగళ్ల రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# అచ్యుతాపురం పారిశ్రామికవాడలో 10వేల మంది కార్మికులతో భారీ యోగా ప్రదర్శన






- యోగా మన భారతదేశ ప్రాచీన సంస్కృతి : హెూం మంత్రి వంగలపూడి అనిత
- ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో యోగ భాగం కావాలి : అనకాపల్లి లోకసభ ఎంపీ సి ఎం రమేష్,
- యోగా వల్ల సంపూర్ణ ఆరోగ్యం : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అచ్యుతాపురం,పెన్ పవర్, జూన్ 12:** యోగా మన ప్రాచీన సంస్కృతి, యోగాని ప్రపంచనికి బహుమతిగా ఇచ్చింది మన భారతదేశం ఆని అన్నారు, మనం ప్రతిరోజూ క్రమం తప్ప కుండా యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుండి ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా గురువారం అచ్యుతాపురం ఏ పీ ఐ ఐ సీ ప్రత్యేక ఆర్థిక మండలి (ఎస్ఈజెడ్ ) వన్ స్టాప్ సెంటర్ వద్ద జిల్లా పారిశ్రామిక శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆయుష్ శాఖ సహకారంతో థీమటిక్ యోగ ప్రదర్శన కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు పది వేల మంది కార్మికులతో యోగా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగ గురువులు ఆర్. శ్రీను, బి.అప్పారావు, ఈ కార్యక్రమాన్ని నడిపిస్తూ యోగాలోని ఆసనాలు బ్రీతింగ్ టెక్నిక్స్ అన్నీ చేసి చూపించి హెూం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి పార్లమెంట్ ఎంపీ సి ఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, యలమంచిలి, వి మాడుగుల శాసనసభ్యులు సుందరాపు విజయ్ కుమార్, బండారు సత్యన్నారాయణ మూర్తి మరియు కార్మికులతో చేయించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట హెూం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నంలో ఈ నెల 21 న జరిగే 11వ అంతర్జాతీయ యోగా ప్రదర్శన కార్యక్రమన్ని ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపడుతున్నారు. అందులో భాగంగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్టం లో యోగాంధ్ర కార్యక్రమన్ని నిర్వహిస్తున్న మన్నారు. యోగా అనేది మన భారతీయ్య ప్రాచీన సంస్కృతి ఆని. సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతీఒక్కరూ యోగాభ్యాసన చేయాలని కోరారు. మానసిక, శారీరక ఆరోగ్య సాధనకు యోగా దివ్య ఔషదమని పేర్కొన్నారు. ప్రతీఒక్కరి దైనందిన జీవితంలో యోగా భాగం చేసుకోవాలని సూచించారు

అనకాపల్లి పార్లమెంట్ ఎంపీ సి ఎం రమేష్ మాట్లాడుతూ ఈ నెల 21 న 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం మన విశాఖపట్నం లో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి రోజు ఉదయం ఒక గంట యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడి నుండి ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఇప్పుడున్న బిజీ షెడ్యూల్ లో ప్రతీ ఒక్కరు తమ ఆరోగ్యంపై దృష్టి పెట్టడం లేదన్నారు. అందువల్ల చిన్న వయసులోనే మధుమేహం, దృష్టి లోపం వస్తున్నాయని, దీని వల్ల మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతోందని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ యోగా చేయడం వల్ల రోజంతా ఎంతో ఉత్సాహంగా ఉంటారని, అలసట ఉండబోదని ఉద్బోదించారు.



జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ ప్రతి రోజు క్రమం తప్పకుండ యోగా చెయ్యడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని అందువల్ల ప్రతి ఒక్కరూ విధిగా రోజు యోగ సాధన చేసినట్లయితే మనుషులు రోగాలు బారిన పడకుండా ఆరోగ్యాంగా, సంపూర్ణంగా, ప్రశాంతంగా జీవిస్తారన్నారు

స్థానిక శాసనసభ్యులు సుందరాపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేసినట్లయితే కార్మికులందరూ ఆరోగ్యంగా జీవిస్తారని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతారన్నారు. ఈ 21 వ తేదీన విశాఖపట్నంలో జరగబోయే 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవంకి అందరూ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు

వి. మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి మాట్లాడుతూ వారంలో కనీసం రెండు రోజులైనా రోజుకి అరగంట యోగా చేయడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని ప్రతి ఒక్కరూ విధిగా రోజు యోగ సాధన చేసినట్లయితే మనుషులు రోగాలు బారిన పడకుండా ఆరోగ్యాంగా, సంపూర్ణంగా, ప్రశాంతంగా జీవిస్తారన్నారు.

ఈ యోగా ప్రదర్శనలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, ఎ.పి.ఐ.ఐ.సి, డి. జి .ఎమ్. రాజశేఖర్, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె లావణ్య, జిల్లా పర్యాటక శాఖ అధికారి కె. మనోరామ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇ.ఇ. ముకుందా రావు, పెద్ద ఎత్తున బ్రాండిక్స్ కంపెనీ మహిళా కార్మికులు, లారస్ ఫార్మా కర్మాగారం కార్మికులు, ఇతర కర్మగారా, పరిశ్రమల కార్మికులు, ఇతర జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలు



గోడపత్రిక ఆవిష్కరించిన ఎం.పి డాక్టర్ కే లక్ష్మణ్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 12 :** విశాఖ బీచ్ రోడ్డులో చిల్డ్రన్ పార్క్ ప్రాంగణంలో జూన్ నెల 28 నుండి రెండు రోజుల పాటు రాష్ట్ర స్థాయి ఓపెన్ కిక్ భాక్సింగ్ పోటీలు జరగనున్నాయి. ఆ యొక్క గోడ పత్రికను రాష్ట్ర కిక్ భాక్సింగ్ సంఘం గౌరవ అధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో బిజేపి రాజ్య సభ ఎంపి మరియు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల నుండి రెండు వందల మంది కిక్ భాక్సింగ్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటారని అన్నారు. గెలుపొందిన వారు జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్సి పివిఎన్ మాధవ్,రాష్ట్ర కిక్ భాక్సింగ్ సంఘం అధ్యక్షుడు టెంకి దుర్గ, దామోదర్, కార్యదర్శి కిరణ్ కుమార్, ట్రెజరీ దేవు,రాజు ,యల్లాజీ రావు, నాగేశ్వరరావు, రంగనాయకులు, కృష్ణారెడ్డి, మనోహర్ , రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పాలన లోకి వచ్చి ఏడాది కాలం పూర్తిఅయిన వేల చోడవరం





జనసేన పార్టీ ఆఫీస్ లో ఆనందోత్సవాలు..

**చోడవరం పెన్ పవర్ జూన్ 12:** కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం అవ్వడం, అలాగే ఉప ముఖ్యమంత్రిగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం పూర్తయిన సందర్భాన్ని గురువారం చోడవరం నియోజవర్గంలో ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు ఆనందోత్సవాలు మధ్య పండగ వాతావరణం లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ వర్తమాన రాజకీయాల్లో సిద్ధాంతాలు, భావజాలంతో విలువలతో కూడిన రాజకీయాల కోసం పుట్టిన జనసేన పార్టీ 10 సంవత్సరాలు పోరాటం తర్వాత అధికారాన్ని అధిరోహించడం ఈ క్రమంలో జనసేనాని పవన్ కళ్యాణ్ నడిపిన తీరు, నడిచిన తీరు అద్భుతమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా వారి నాయకత్వంలో చోడవరం నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని వచ్చే ఎన్నికల్లో మరిన్ని విజయాలు సాధించి ప్రజలకు అండగా నిలుస్తామని, రాజ్యాధికారం అంటే అనుభవించడానికి కాదు ప్రజలకు సేవ చేయడానికి అనే సిద్ధాంతాన్ని అలవర్చుకున్న జనసేన నాయకులుగా రాబోయే రోజుల్లో మరింత శ్రమించి ప్రజలకు సేవలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గూనూరు మూలునాయుడు, మైచర్ల నాయుడు. బలిజ మహారాజు,కర్రి రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లం రామప్పరావు, సిరిపురపు రమేష్, సీనియర్ నాయకులు తుమ్మపాల రమేష్ దాడి సూరి నాగేశ్వరరావు, కర్రి తమ్మునాయుడు, దాడి పెద్ద గోవిందు,పరవాడ దొరబాబు,సోమిరెడ్డి శివశంకర్, మండపాక బాబురావు, చప్పగడ్డ శ్రీను, నరవ సరోజినీ, పీలా మహేష్ , తాడి వాసు, పోతల.అప్పారావు, మజ్జి.సంతోష్,నరేష్ , జగదీష్ , తదితరులు పాల్గొన్నారు..

## విశాఖలో జనసేన శ్రేణుల సంబరాలు

- కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సుభ సందర్భంగా పండుగలా ఉత్సవాలు





**విశాఖ ఉత్తరం, పెన్ పవర్ జూన్ 12 :**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన సందర్భంగా విశాఖ జనసేన నగర కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీతంపేటలోని జనసేన కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన నార్త్ ఇంచార్జ్ పసుపులేటి ఉషాకిరణ్, ఈస్ట్ ఇంచార్జ్ బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. “నాటి రాక్షస పాలన నుండి ప్రజలను విముక్తి చేసేందుకు ఈ ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోంది. మంచి పాలన అందించడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోంది,” అని వారు స్పష్టం చేశారు. పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తుండటం శుభ సూచకం అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సౌత్ ఇంచార్జ్ శివప్రసాద్ రెడ్డి, 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి, 43వ వార్డు కార్పొరేటర్ ఉషశ్రీ, జనసేన నేతలు మాసిపోగు రాజు, జీకే, శంకు వెంకటేశ్వరరావు, మత్రివేముల శ్రీనివాసరావు, వీర మహిళలు కొల్లి సింహాచలం, యజ్ఞశ్రీ, శ్రావణి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు. జనసేన వివిధ వార్డుల అధ్యక్షులు, వార్డు ఇన్‌చార్జీలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రభుత్వ భూమిలోనే సీసీ రోడ్డు వేసేందుకే నిర్ణయించాం....

- నాతవరం తహశీల్దార్ ఎ.వేణుగోపాల్.....



**నాతవరం, పెన్ పవర్ (జూన్ 12):** మండలంలో గల చెర్లోపాలెం పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో ప్రభుత్వ భూమిలో సీసీ రోడ్డు నిర్మాణం చేయడానికి నిర్ణయించగా కొంత మంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని నాతవరం తహశీల్దార్ ఎ.వేణుగోపాల్ అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ తీర్మానం ప్రకారం ఇక్కడ రోడ్డు వేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కానీ దీన్ని కొంత మంది అడ్డుకుంటున్నారని,కొంతమంది పార్టీ నాయకులు పై తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదన్నారు.ప్రభుత్వ నిబంధనలు ఎవరు అతిక్రమించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఏడాది పాలన పై టిడిపి వేడుకలు





**డుంబ్రిగుడ, పెన్ పవర్,జూన్ 12:-** రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా స్థానిక మండల కేంద్రంలో ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు టి సుబ్బారావు, సూపర్ ఎంపిటిసి ఎం సింహాద్రి ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలో గిరిజన ప్రాంతంలో తాగునీరు, రోడ్లు, తోపాటు పలు అభివృద్ధి పనులు చేపట్టారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కే దన్ని రావు, నాయకులు కే గంగాధర్, భూత్ ఇంచార్జ్ ఎం భీమరాజు, లైకోన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడాది పాలనపై గాజువాకలో కూటమి నేతల సంబరాలు





- సుపరిపాలన పై కరపత్రం ఆవిష్కరణ

**గాజువాక: పెన్ పవర్, జూన్ 12:** రాష్ట్రంలో సుపరిపాలనకు ఏడాది పూర్త యిన సందర్భంగా విశాఖ జిల్లా,పాత గాజువాక తెదేపా కార్యక్రమంలో కూటమి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన జరిగిన కార్యక్రమంలో నేతలు భారీ కేక్ ను కట్ చేసి,అనంతరం ఏడాది పాలనపై ముద్రించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు.డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి పాలన కొనసాగుతున్నదని తెలిపారు.గడిచిన ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలనలో రాష్ట్రం అన్నింటా వెనకబడిందన్నారు.వెంటిలేటర్ పైనుంచి ఇప్పుడిప్పుడే పైకి వస్తున్నామని చెప్పారు.ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి అందిస్తున్న సహకారం వెలకట్టలేనిదన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రానికి రెండు కళ్ళులాంటివారని నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపించే నేతలు అని కొనియాడారు.వైసీపీ పాలనలో బటన్ లు నొక్కడమే తప్ప అభివృద్ధి అన్నది శూన్యమని పేర్కొన్నారు.రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నేతృత్వంలో పాత గాజువాక గోల్డ్ గాజువాకగా మారనుందని తెలిపారు.మూడు పార్టీలు ఐక్యంగా ముందుకు వెళ్తూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి ఏచేస్తున్నాయని తెలిపారు.కార్యక్రమంలో కూటమి కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్,బొండా జగన్,రాజాన రామారావు,రౌతు శ్రీనివాస్ ,ఇల్లపు లక్ష్మీ ప్రసాద్, బిజెపి కృష్ణంరాజు రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయ్ కుమార్, నాయకులు గంధం వెంకటరావు,విజయ్ కుమార్,నాగేశ్వరరావు,రాంబాయి,ఉషారాణి,మధులత తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక...!



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 12:**సిపిఐ భారత్ కమ్యూనిస్టు పార్టీ 20వ మహాసభ కొయ్యూరు మండలం లోని రావణా పల్లి లో జరిగింది.20వ మహాసభ కు ముఖ్య అతిథిగా అనకాపల్లి జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని బాలే పెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.సభ అధ్యక్షుడు ఉల్లి సూరిబాబు అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఫుల్లు సత్యనారాయణ రావణ పిల్లి ఎంపిటిసి ఇరువాడ సత్యవాణి రంపచోడవరం డివిజన్ కార్యదర్శి జత్తు కుమార్ గొలుగొండ మండలం కార్యదర్శి రాధాకృష్ణ మహిళా సభ్యురాలు భవాని ఉమ్మడి జిల్లా వ్యవసాయ కార్మికు అధ్యక్షులు శివలింగ కొండలరావు హెడ్ క్వార్టర్ అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యవసాయ కార్మిక అధ్యక్షుడు మహిళ అధ్యక్షురాలు లక్ష్మి దర్శి సతీష్ మాదల సత్యనారాయణ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇరువాడ దేవుడు వియ్యపు నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం

- ఆంధ్ర రాష్ట్ర కూటమి సుపరిపాలనకు ఏడాది పూర్తి
- నగర మేయర్ పీలా శ్రీనివాసరావు .



**విశాఖ దక్షిణం పెన్ పవర్ జూన్ 12 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సుపరిపాలనకు ఏడాది కాలం పూర్తి అయిందని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూట మి ప్రభుత్వం రాష్ట్ర పరిపాలన చేస్తుందని , అదే స్ఫూర్తితో విశాఖ నగర అభివృద్ధి జరుగు తున్నదని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు.గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా బిజెపి,జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్లు, పలువురు కార్పొరే టర్ల తో కలసి కేక్ ను కట్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు.

నగర మేయర్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం లోని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఆంధ్ర రాష్ట్ర కూటమి సుపరిపాలన కు ఏడాది పూర్తయిందని ,అందుకు రాష్ట్ర ప్రజలు ఓట్లతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించిన సందర్భంగా ఎంతో సంతోషంగా వేడుకలు జరుపుకుంటు న్నారని తెలిపారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే వృద్ధులకు 4000 దివ్యాంగు లకు 6000 రూపాయలు పింఛన్లను పెంచారని, గత ప్రభుత్వంలో మూసేసిన అన్న క్యాంటీన్లను ను తెరిచి ఎంతో మంది పేద ప్రజలకు 5 రూపా యలకే కడుపునిండా ఆహారాన్ని పెడుతున్నార ని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థి తిని కొల్లగొట్టినప్పటికీ అన్ని సంక్షేమ పథకాలతో పాటు ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్క టి నెరవేరుస్తుందని తెలిపారు. అందులో భాగం గా నేడు తల్లికి వందనం ప్రారంభించారని, ఇప్ప టికే ద్వీపం పథకం అమల్లోకి తీసుకొచ్చారని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులకు వేట నిషేధిత కాలంలో నిరుద్యోగ భృతి కు శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ విశాఖను ఆర్థిక రాజధానిగా నెలకొల్పేం దుకు అనేక ఐటీ పరిశ్రమలు ఈ రాష్ట్రానికి తీసుకు వస్తున్నారని, వైయస్సార్సీపి నాయ కులు రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తుందని దుష్ట ప్రచారం చేస్తున్నారని అది రెడ్ బుక్కు కాదని ప్రజా పాలన బుక్ అని తెలుసుకోవాల న్నారు. అదే స్ఫూర్తితో విశాఖ నగర అభివృద్ధి దిశగా మేయర్ గా నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నా నని, అవసరమైన మౌలిక సదుపాయాలు ప్రజలకు కల్పించడానికి ప్రణాళికలు చేపడుతు న్నానని, ప్రజా సంక్షేమమే దిశగా జీవీఎంసీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని, విశాఖ నగరంలో ప్రజాప్రతినిధులు, వార్డు కార్పొరేటర్ల సహకారంతో విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు చేపడుతున్నామని మేయర్ ఈ సందర్భంగా తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచానికి యోగాను పరిచయం చేసి 10 సంవత్సరాల పూర్తయి 11వ ఏట అడుగుపె డుతున్న సందర్భంగా విశాఖపట్నంలో 5 లక్షల మందితో యోగా కార్యక్రమాలను 11 అంతర్జాతీ య యోగా దినోత్సవం అయిన జూన్ 21న నిర్వహించి గిన్నిస్ బుక్ రికార్డు తోపాటు చరిత్రను ఈ విశాఖ నగరం సృష్టిస్తుందన్నారు. అందుకు విశాఖ నగర ప్రజలందరూ యోగాంధ్ర 2025 కార్యక్రమాలు పాల్గొని యోగా దినోత్స వం జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ బీశెట్టి వసంతలక్ష్మి, బిజెపి పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత, పలువురు కూటమి కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# “యువత”ను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం...!

## కూటమి ప్రభుత్వ నేతలకు డౌనూరు ఎంపీటీసీ సూటి ప్రశ్న...!



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 12 :** సంవత్సర కాలంగా ఫీజు రీయింబర్సుమెంట్,ఉద్యోగ, ఉపాధి ,కల్పించకుండా, నిరుద్యోగ భృతి,ఇవ్వకుండా యువతను కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందని డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు మండిపడ్డారు.మోసానికి గురైన విద్యార్థులకు, యువతకు బాసటగా నిలిచే క్రమంలోపార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకుఅల్లూరి జిల్లా పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పిలుపు మేరకు

అలాగే,కొయ్యూరు మండల,వైసిపి పార్టీ మండల అధ్యక్షులు బిడిజన అప్పారావు పిలుపు మేరకు

శుక్రవారం జరిగే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడుతారు. మనం అల్లూరి జీల్లాలో నిరసనలు తెలపటానికి మన మండలం నుండి బారి ఎత్తున సంఖ్య బలంతో బయలుదేరుతరని. ,ఎంపిపి,జడ్పీటిసి లకు, ఎంపిటిసి,వైస్ ఎంపిటిసి లకు,సర్పంచ్,వై సర్పంచ్ లకు, జిల్లా సభ్యులు,వార్డు సభ్యులు,జీల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ లకు ,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపిటిసి లకు, మాజీ డైరెక్టర్ లకు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పార్టీ మండల అధ్యక్షులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలకు,పాత,కొత్త నాయుకులు, పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.అలాగేఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని యువజన, విద్యార్ధి విభాగ నాయకులను సమన్వయం చేసుకొని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టవలసిందిగా యువతను ఆయన కోరారు.

## అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం



**గాజువాక : పెన్ పవర్, జూన్ 12:**ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు అమ్మ పేరుతో మొక్క నాటే కార్యక్రమం గురువారం గాజువాక 72వ వార్డు ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించారు. బిజేపి నాయకుడు కేఎన్ఆర్ ,స్కూల్ హెడ్ మాస్టర్ రమాబాయి ,నాగేశ్వరరావు ,రంగనాయకులు ,మనోహర్ ,రాజశేఖర్ ,రామునాయుడు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ అమ్మ పేరుతో ఒక మొక్క నాటి దానికి ప్రతి రోజు నీరు పోసి పెంచాలని కోరారు.

## పట్టణ టిడిపి కార్యాలయంలో వన్ ఇయర్ వేడుకలు





**అనకాపల్లి, పెనపవర్, జూన్ 12:**పట్టణం గవరపాలెం లో స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలన సందర్భంగా ఏడాది పాలనా 70% హామీలు నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వందే ఏడాది పాలనలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధించిందని అనకాపల్లి పట్టణ టిడిపి కార్యాలయంలో కూటమి ప్రభుత్వ వన్ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఏడాదిలోనే ఉత్తరాంధ్రకు లక్ష కోట్లు పెట్టుబడుల ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని నరేంద్ర మోడీ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ త్రిమూర్తుల్లాగా రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్నారని ఇచ్చిన హామీలన్నిటి ని నెరవేరుస్తున్నారని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ %ఒ% ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ అన్నారు.టిడిపి శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిజేశారు. కేక్ కటింగ్ అనంతరం పార్టీ శ్రేణులకు స్వీట్లు తినిపించారు.పార్టీ శ్రేణులంతా జై నరేంద్ర మోడీ జై చంద్రబాబు నాయుడు జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు పాల్గొన్నారు

# బాల కార్మికులు లేని సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషి






- బాల కార్మికులు లేని సమాజం మే మన లక్ష్యం
- ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 12** :జిల్లా కార్మిక శాఖ మరియు జిల్లా విద్యాశాఖ మరియు యాక్సిస్టివ్ జస్టిస్ ఫర్ చిల్డ్రన్ అఫ్ హెూల్డ్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్రాంత ప్రిన్సిపల్ జడ్జ్ మరియు శాశ్వత లోక్ అదాలత్
న్యాయమూర్తి అయినా జీ వల్లభ నాయుడు మాట్లాడుతూ బాలలు బాల కార్మికులుగా మారడానికి తల్లిదండ్రులు కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నారని వారి ఆర్థిక స్థితిగతులు బాగా లేక పిల్లల పై ఆధారపడుతున్నారని అంతేకా కుండా నిరక్షరాస్యత అభివృద్ధి పథకాల పై అవగాహన లేకపోవడం, వలస వెళ్లడం ఇంటి పనులుకు పెట్టడం, ఆర్థిక మంద్యం ఈ కారణా లవల్ల బాలలు బాల కార్మికులుగా మారుతున్నారని బాల కార్మికులు లేని సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు
సభకు అధ్యక్ష వహించిన డిప్యూటీ కమిషనర్ లేబర్ సునీత మాట్లాడుతూ బాల కార్మికులను రెస్క్యూ చేయటంలో మా సమస్త మరియు డిస్టిక్ టాస్క్ ఫోర్స్ సభ్యులు అందరం కలిసి విశేషంగా కృషి చేస్తున్నామని వారిని తిరిగి రిహాబ్లేట్ చేయడం కొరకు బాలల సంక్షేమ సమితి మరియు ఇతర డిపార్ట్మెంట్స్ మరియు స్వచ్ఛంద సేవా సంస్థలు విశేషంగా కృషి చేస్తున్నాయని అన్నారు,14 ఏళ్ల నుంచి 18 ఏళ్ల వరకు బాలబాలికలని పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని అట్లా పనిలో పెట్టుకున్న సమస్తలపై చట్టరీత్య చర్య తీసుకుంటున్నామ ని బాలలకు తగు నష్టపరిహారం అందజేస్తున్నా మని అన్నారు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఫిసర్ పుష్యరాగం మాట్లాడుతూ చదువుకోవల సిన వయసులో 18 ఏళ్ల వరకు నిర్బంధ విద్య అవకాశం ఉందని పిల్లలు చక్కగా చదువుకునే అవకాశం ఉన్న పనిలోకి వెళ్ళటం విచారకర్మని అన్నారు యాక్సిస్ టు జస్టిస్ అఫ్ హెూల్డ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ జి డేవిడ్ రాజు మాట్లాడుతూ తమ సంస్థ గత సంవత్సరం లేబర్ డిపార్ట్మెంట్ తో మిగిలిన సంస్థలతో కలిసి 2012 మందిని రిస్క్ చేయడం జరిగిందని బాల కార్మిక వ్యవస్థ నుంచి విముక్తి కల్పించడం జరిగిందని వారు తిరిగి వారి చదువు కొనసాగించడానికి మా సంస్థ వారికి తోడ్పాటు అందిస్తుందని బాల కార్మికులు లేని సమాజం కొరకు మా సంస్థ విశేషంగా కృషి చేస్తుందని దీనికి జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ తోడ్పాటు అందిస్తుందని అన్నా రు.
ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థ లు ప్రభుత్వ అధికారులు డిసిపిఓ మమత పాల్గొన్నారు

# గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కోసం సమిష్టి గ్రామసభలు

- మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
- ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 12**:ధరతి ఆబా జనజాత్య గ్రామ ఉత్కర్ష అభియాన్ (డిఎ జుగా) (డెవలప్మెంట్ అండ్ అసిస్టెన్స్ ఫర్ జవనైల్ గణ అండ్ అండ్యుల్స్) లో భాగంగా ఈ నెల 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రత్యేకంగా పివిటిజి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ గ్రామసభల ప్రధాన ఉద్దేశ్యం గ్రామస్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడమేనని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయి అధికారులు, మండల స్థాయి శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి సహకరించనున్నారు. గ్రామసభల్లో అందించే సేవలు ఆధార్ కార్డులు,అన్నపూర్ణ (రేషన్) కార్డులు,కుల ధ్రువీకరణ పత్రాలు (క్యాస్ట్ సర్టిఫికెట్లు),ఆరోగ్య శ్రీ/ఆయుష్మాన్ భారత్ కార్డులు,,జన్ ధన్ బ్యాంక్ ఖాతాలు,ప్రధాన్ మంత్రి కిసాన్ నిధి పథకం,గ్యాస్ కనెక్షన్లు, ఇల్లు నిర్మాణానికి హౌసింగ్ పథకం,ఉపాధి హామీ పథకానికి ఉద్యోగ కార్డులు (జాబ్ కార్డులు),గ్రామ రహదారులు,శుద్ధమైన తాగునీటి సదుపాయం,పాఠశాలలు,విద్యుత్ సరఫరా,సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు,పోషణ అభియాన్ (పోషకాహార పథకం) వంటి కార్యక్రమాలపై గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది, పత్రికా విలేకరులు తప్పకుండా హాజరుకావాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి గురువారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవో పిఆర్డి పాపారావు, వ్యవసాయ శాఖ అధికారి టి. మధుసూదన్ రావు, గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు, పంచాయితీ రాజ్ ఎఈ కిముదు జ్యోతి బాబు,ఏపీఓ చల్లంగి రాంప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కళ్యాణ్, వెలుగు ఏపిఎం డి. సూర్యరావు, మండల విద్యాశాఖ అధికారులు రామన్న, తగ్గి సత్యనారాయణ పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారని తెలిపారు.

# తాగునీరు అందక ఇబ్బందులు.



**డుంబ్రిగుడ,పెన్ పవర్,జూన్ 12:-** స్థానిక మండల కేంద్రంలో గత మూడు రోజుల నుంచి గ్రావిటీ ద్వారా తాగునీరు సప్లై లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక గ్రామస్తుడు ఎస్ రామకృష్ణ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో గ్రావిటీ ద్వారా వచ్చే తాగునీరు ఆధారంగా ఉందని, అయితే గత మూడు రోజుల నుంచి తాగునీరు సప్లై లేకపోవడంతో నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే అధికారులు స్పందించి గ్రావిటీ ద్వారా తాగునీరు సప్లై ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసం నేను ఎల్లప్పుడూ ప్రజల పక్కన ఉంటాను





### 32వ వార్డులో సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు – స్థానికుల హర్షధ్వానాలు

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 12** :విశాఖపట్నం నగరంలోని 32వ వార్డు పలు ప్రాం తాల్లో ఎలక్ట్రికల్ వైరింగ్ సమస్యలు, స్ట్రీట్ లైట్ లోపాలు వంటి సమస్యలు కొనసాగుతుండగా, స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నార ని ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, స్థానిక కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు స్పందించారు. సమస్యల పరిష్కారానికి తక్షణమే సంఘటన స్థలానికి చేరుకున్న డాక్టర్ నాగరాజు, సంబంధిత అధికా రులతో సమావేశమై సమస్య పరిష్కారం కోసం సమన్వయం జరిపారు. అధికారులు వెంట తీసుకువెళ్లి అక్కడ సమస్యను నేరుగా పరిశీలిం చి, అవసరమైన సాంకేతిక మరియు లాజిస్టికల్ సహకారం అందేలా చర్యలు చేపట్టిం చారు. ఈ సందర్భంగా స్థానికులు డాక్టర్ నాగరాజు చొరవ ను ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ, “ప్రజల సమస్యల పరిష్కారం కోసం నేను ఎల్లప్పుడూ ప్రజల పక్కన ఉంటాను. సమస్యలు వచ్చిన ప్పుడు వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తాను. ఇది కేవలం నా బాధ్యతే కాదు, నా కర్తవ్యమని భావిస్తున్నాను” అని తెలిపారు.
స్థానిక ప్రజలు “డాక్టర్ నాగరాజు చొరవ మరి యు సమర్థ నాయకత్వం కారణంగా మా సమ స్యలు తక్షణమే పరిష్కరమయ్యాయి. ఇది విశా ఖ దక్షిణ నియోజకవర్గానికి పెద్ద బలంగా నిలు స్తుంది” అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, కార్యకర్త లు, అధికారులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, తమ అభినందనలు వ్యక్తం చేశారు.

# బచ్చింత లో హౌసింగ్ గ్రౌండింగ్ మేళ...!



**కొయ్యూరు పెన్ పవర్ జూన్ 12:** మండలంలో జరిగే హౌసింగ్ గ్రౌండింగ్ మేళాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొయ్యూరు ఎంపీడీవో జీడివి ప్రసాదరావు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని డౌనూరు జరిగే గ్రౌండింగ్ హౌసింగ్ మేళాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో ప్రసాదరావు మాట్లాడుతూ... మండలంలోని కూటమి ప్రభుత్వంలో వచ్చే హౌసింగ్ మేళాను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని గృహ నిర్మాణాలు చేపట్టాలని ఆయన లబ్ధిదారులను కోరారు. బచ్చింతలో సాంక్షన్ అయిన 24 హౌసింగ్లను భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అలాగే గౌనూరు పరిధిలో వచ్చిన 100 హౌసింగ్లను లబ్ధిదారులు త్వరగా తిను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం లబ్ధిదారులకు హౌసింగ్ మేళాపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు గోవింద్, గిరీష్, వైసీపీ నేతలు, కూటమి నేతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విశాఖ లో డబల్ డెక్కర్ మెట్రో డి.పి.ఆర్.సిద్ధం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ , విశాఖపట్నం, జూన్ 12** :జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ కామెంట్స్ మాట్లాడుతూ ఒక్కపుడు రేల్వే పరంగా అభివృద్ధి లేని ప్రాంతం. గురువారం దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పడింది జనరల్ మేనేజర్ గా సందీప్ మాథుర్ నియామకం జరిగింది ఆరిలోవలో జోన్ భవన నిర్మాణాలు వేగం పుంజుకుంటున్నాయి నాలుగు వందే భారత్ రైళ్లు ఇప్పుడు ఉత్తరాంధ్రలో పరుగు పెడుతున్నాయి త్వరలో జోన్ కేంద్రంగా ఎంతో అభివృద్ధి ఉత్తరాంధ్రకు వస్తోంది మరో వైపు విశాఖ లో డబల్ డెక్కర్ మెట్రో డి పి ఆర్ సిద్ధం చేసారు 46.23 కిలోమీటర్లు మేర ఇక అనకాపల్లి దాహార్తి తీర్చే పుష్కర ప్రాజెక్ట్ కి కూటమి పాలన చేపట్టిన నెలలో శ్రీకారం చుట్టారు సుమారు 85 కోట్లు యుద్ధ ప్రాతి పదికన పనులు మొదలు పెట్టారు అనకాపల్లి ప్రజలకి తాగునీరు అందించారు ఇక విశాఖ మరో హై టెక్ సిటీ లా చేసేలా టీసీఎస్,మైక్రో సాఫ్ట కంపెనీ లు కార్యకలాపాలు మొదలు పెడుతున్నాయి విశాఖ ఏ ఐ హబ్ గా,ఐటి ఒక కీలక నగరంగా మార్చారు ఐటీ మంత్రి నారాలోకేష్ ఆద్వర్యంలో అనేక నూతన కంపెనీ లు విశాఖ వైపు వచ్చాయి ఇక జాతీయ రహదారులు ఈ 12 మాసాల్లో పరుగుపెట్టాయి అనకాపల్లి ఆనందపురం జాతీయ రహదారి విశాఖ-రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి పనులు తుది అంకానికి చేరు కున్నాయి ఇక పర్యాటక ప్రాంతమైన విశాఖ మరిన్ని నూతన హెూటల్స్ నిర్మాణం మొదలైంది ఇక ఉత్తరాంధ్ర లో మత్స్య సంపద పెరిగేలా కేరళ ప్రభుత్వ సహకారంతో విశాఖ శ్రీకాకుళంలో సివిడ్ సెంటర్ ఏర్పాటు చేశారు ఇక గిరిజన మీరు మూల పల్లెలో డోలీ రహిత ఆంధ్ర ప్రదేశ్ కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాచరణ మొదలు పెట్టారు దేవరాపల్లె లో 120 గ్రామా లకు సీసీ రోడ్ వేసే పనులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టి పూర్తి చేశారు ఉత్తరాంధ్ర వెనుకబాటు వెనక్కి నెట్టి అభివృద్ధి చిరునామాగా మారుస్తోంది కూటమి ప్రభుత్వం




# దేశవ్యాప్తంగా జూలై 9న సమ్మె.

సమ్మెను మధ్యాహ్నం భోజనం కార్మికులు జయప్రదం చేయాలి .




**అరకులోయ పెన్ పవర్ 12** :సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జె.భగత్ రామ్ కోరారు ఈ మేరకు అరకు వెలి స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. దేశంలో కార్మికులంతా పోరాడి సాధించిన 29 చట్టాల్ని కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ గా మార్చి కార్మికుల్ని బానిసత్వముగా చేయలని చూస్తుంది దీన్ని వ్యతిరేకిస్తూ కార్మికులంతా నాలుగు లేబర్ కోడ్ ను వ్యతిరేకించాలని కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు మధ్యాహ్నం భోజనం కార్మికులకు స్కూల్ పారిశుద్ధ కార్మికులు కు ఇన్సూరెన్స్ కల్పించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు . మిడ్ డే మిల్ కార్మికులకు పదివేల రూపాయలు వేతనం పెంచాలని డిమాండ్ చేశారు ప్రతినెల 5వ తారీఖున వేతనాలు చెల్లించాలని అన్నారు రోజురోజుకు ధరలు పెరుగుతున్నాయని ప్రతి విద్యార్థికి మెనూచార్జీలు 20 రూపాయలకు పెంచాలని అన్నారు జులై 9వ తేదీన జరిగే దేశీయత సమ్మె మిడ్ డే మిడ్ కార్మికులంతా విజయవంతం చేయాలని కోరారు అనంతరం డిమాండ్స్ తో కూడిన సమ్మె నోటీసు ఎంఈఓ కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఇవ్వడం జరిగింది. సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు అన్నికార్మిక సంఘాలు,దేశవ్యాప్తంగా పిలుపుమేరకు మిడ్ డే మీల్స్ కార్మికులు సమ్మెలో పాల్గొవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దామోదర్, కన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎం పి హెచ్ ఇ ఓ టీబీ యూనిట్ సిబ్బంది సమక్షంలో టీబీ ముక్తి భారత్ అభియాన్ ప్రోగ్రాం



**చోడవరం పెన్ పవర్ జూన్ 12**: చోడవరం టు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలోని గల ద్వారకా నగర్ నందు జరిగిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం లో భారత్ ప్రభుత్వం యొక్క టీబీముక్తి భారత్ అభియాన్ యొక్క వంద రోజుల ఇంటెన్సిఫైడ్ టీబిక్యాంపెయిన్ వైద్యాధికారి, ఎం పి హెచ్ ఈ ఓ టిబి యూనిట్ సిబ్బంది సి హెచ్ ఓ ఏఎన్ఎం ఆశా,ప్రజల సమక్షంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలకి టీబీ వ్యాధి వ్యాధికి గురయ్యే అవకాశం ఉన్నటువంటి షుగర్ పొగ తాగేవారు మద్యపానం సేవించేవారు 60 సంవత్సరాల పైబడిన వారు క్యాన్సర్, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు, ఐదు సంవత్సరాల క్రితం వాడిన టీవీ వ్యాధిగ్రస్తులు వారి యొక్క కాంటాక్ట్స్ కి దగ్గు,జ్వరం,అలసట, బరువు తగ్గడం, ఆయాసం, చాతిలో నొప్పి, దగ్గినప్పుడు కఫంలో రక్తం పడడం వంటి ఏవైనా లక్షణాలు ఉంటే వారిని పరీక్ష చేయడం జరుగుతుంది. ఈ విధంగా వంద రోజులు కూడా ప్రతి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుంది ఈ అవకాశాన్ని ప్రజలందరూ కూడా ఉచితంగా ఉపయోగించుకోవచ్చని తెలియజేయడం జరిగింది.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది

- ప్రయాణికులు, సిబ్బంది క్షేమంగా ఉండాలని భగవంతుడుని ప్రార్థిస్తున్నా - రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్




**అనకాపల్లి, పెన్ పవర్, జూన్ 12:**అహ్మదాబాద్ లో చోటు చేసుకున్న విమాన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది అని అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ తెలిపారు. 242 మందితో లండన్ బయలుదేరిన విమానం %-% టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోవడం అనే వార్త ఎంతగానో ఆవేదనకు గురిచేసింది అని విచారం వ్యక్తం చేశారు. విమానం వైద్య కళాశాల వసతి భవనాలపై కూలడంతో మహా ప్రమాదం జరిగింది అన్నారు. పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో ప్రధాని నరేంద్ర మోదీ గారు ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు అన్నారు. విమాన ప్రమాదంలో పెద్దసంఖ్యలో ప్రయాణికులు మృతి చెందడంపై విచారం చేస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ దుర్ఘటనలో మృతులకు దేశం బాసటగా ఉండాల్సిన అవసరం ఉంది అని బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా భారత ప్రభుత్వం ఆదుకుంటుంది అని తెలియజేశారు.

## అధికారులకు ఆధాయ వనరుగా ఆర్ అండ్ బి రోడ్డు

- అధికారులకుఆదివాసీ జెఏసి సూటి ప్రశ్న



కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 12:ఆర్ అండ్ బి రోడ్డుపై అక్రమనిర్మాణాల తొలగింపు అధికారులకు ఆధాయ వనరుగా మారిందని,అడుగుకు ఒక రేటు చొప్పున అక్రమనిర్మాణదారుల దగ్గర నుండి భారీ మొత్తంలో నగదు వసూలు చేస్తున్నట్లు తెలిసిందని ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ ఛైర్మన్ మొట్టడం రాజబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కొయ్యూరు మండల డిప్యూటీ తహాశీల్దార్ జెడ్పీ గెస్ట్ హౌస్ లో కొయ్యూరు వర్తక సంఘంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు చెబుతూ,రోడ్డుకు ఇరువైపులా 50,50 అడుగులు అక్రమ నిర్మాణాలను తొలిగించాలి, కానీ సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ లతో పాటు కోర్టులను కూడా మేనేజ్ చేస్తానని,50కి బదులు 15 అడుగుల వరకే అక్రమ నిర్మాణాలను తొలిగిస్తానని,అందుకు అడుగుకు ఒక రేట్ ఫిక్స్ చేసినట్లు తెలిసింది,ఒకవైపు కోర్టు ఆదేశాలతో రంపచోడవరం, మారేడుమిల్లి మండలాలలో అక్రమ నిర్మాణాలను తొలిగిస్తుంటే, కొన్ని మండలాలలో నామమాత్రంగా అక్రమ నిర్మాణాలను తొలగించారు.కొయ్యూరు మండలంలో మాత్రం అధికారులు చేతివాటం మొదలైందని చెప్పడానికి అక్కడి ఆర్ అండ్ బి రోడ్డు అక్రమ నిర్మాణదారులతో మండల డిప్యూటీ తహాశీల్దార్,ఇతర అధికారులు గెస్ట్ హౌస్ లో ప్రత్యేక సమావేశం,రాత్రుల్లు ఇళ్లలో సమావేశం కావడం,ఆ సమావేశాలు జిల్లా కలెక్టర్ ఆదేశాలతోనే జరుగుతున్నట్లు ప్రచారం చేయడం ఎంతవరకు నిజమో,కొయ్యూరు డిప్యూటీ తహాశీల్దార్ ఇన్ ఛార్జ్ తహాశీల్దార్ హెూదాలో ఇలాంటి సమావేశాలు పెట్టడం ఎంతో నామోషీ,దీనిపైనా జిల్లా అధికారులు పూర్తి విచారణ జరిపి భాధ్యులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

# ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన వేళ కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్న నాయకులు

**చోడవరం పెన్ పవర్ జూన్ 12:** కూటమి ప్రభుత్వం వచ్చి నారా చంద్రబాబు నాయుడు సీఎం గా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా చోడవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు హామీలను నెరవేర్చే ప్రభుత్వం అని ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలలో తల్లికి వందనంతో నాలుగు పూర్తి చేశామని త్వరలో మిగతా రెండు కూడా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే చెప్పటం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎక్స్ జెడ్పిటిసి మత్స్యరాజు,రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు



## యోగా ద్వారా మనసుకు శాంతి శరీరానికి ఆరోగ్యం

- డ్వాక్రా సంఘ మహిళలకు యోగా పట్ల అవగాహన కల్పించిన వివోఏ



గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 12: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ నల్లబెల్లి గ్రామంలో సిరిసాపల్లి వివోఏ జుర్రా సుజాత డ్వాక్రా మహిళలకు యోగా వలన కలిగే పలు ప్రయోజనాలను గురించి వివరించారు. గ్రామ డ్వాక్రా మహిళలతో పలు యోగాసనాలు చేయించారు. యోగా వలన మనసుకు ప్రశాంతత ఉంటుందని, అలాగే శరీరానికి ఆరోగ్యం ఉంటుందని తెలిపారు. కనీసం రోజుకు ఒక గంట అయినా యోగ చేయటానికి ప్రయత్నం చేయాలని సూచించారు.యోగా అనేది శరీర, మనస్సు మరియు ఆత్మ మధ్య సమతుల్యతను సాధించేందుకు ఉపయోగించే ప్రాచీన భారతీయ సాధన పద్ధతి.ఇది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతో ఉపయుక్తం అన్నారు.శరీర ధారుడ్యాన్ని పెంపొందిస్తుంది %-% యాసనాలు శరీరాన్ని బలంగా మరియు స్థిరంగా మారుస్తాయి.శరీర వైయక్తికత పెరుగుతుంది. సురక్షితంగా వ్యాయామం చేయడం వల్ల కండరాల సదలింపు జరుగుతుంది.శ్వాసక్రియ మెరుగవుతుంది. ప్రాణాయామం వల్ల ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది.రక్త ప్రసరణ మెరుగవుతుంది. శరీరానికి తగిన రక్తప్రసరణ జరగడం ద్వారా ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది.ఇమ్యూన్ వ్యవస్థ బలపడుతుంది యోగ వల్ల శరీరంలో టాక్సిన్లు తగ్గి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.
మనోధైర్యం, మానసిక స్థిరత్వం – ధ్యానం మరియు ప్రాణాయామం మానసిక ప్రశాంతతను తీసుకువస్తాయి.
ఉత్కంఠ, ఆందోళన తగ్గుతుంది – మైండ్‌ఫుల్‌నెస్ వ్యాయామాలు టెన్షన్ని తగ్గించగలవు.ఆత్మవిశ్వాసం పెరుగుతుంది – యోగ శ్రద్ధను, ఆత్మ నియంత్రణను అభివృద్ధి చేస్తుంది.నిద్ర మంచిగా వస్తుంది – యోగ నిద్రలేమి సమస్యలను తక్కువ చేస్తుంది.ఏకాగ్రత పెరుగుతుంది – విద్యార్థులకు ఇది చదువు మీద దృష్టి పెంచేందుకు ఉపయోగపడుతుంది అని యోగ వలన కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వరి విత్తనాల పంపిణీ



గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 12: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం వద్ద టంగుల గొంది గ్రామ రైతులకు 90% సబ్సిడీ ద్వారా పంపిణీ చేసే వరి విత్తనాలను మండల వ్యవసాయ శాఖ అధికారి తుప్ప మధుసూదన్ రావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అన్ని రైతు సేవ కేంద్రాలలో సబ్సిడీ విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పరమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సంబరాలు

**కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్న 5 వార్డ్ కూటమి నాయకులు**



బీమిలి, పెన్ పవర్, జూన్ 12 :కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అభివృద్ధి, సంక్షేమం లో రాష్ట్రం ఎంతో పురోగతి సాధించిం దని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు అన్నారు. గురువారం 5 వ వార్డ్ బోట్టవానిపాలెం లో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సందర్భంగా టిడిపి జనసేన బిజె పి నాయకులు,కార్యకర్తలు సంబరాలు చేసు కున్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకు న్నారు.అనంతరం కూటమి నాయకులు మాట్లా డుతూ గత వైఎస్ఆర్ పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో చాలా వెనుకబడిపోయిందని, విధ్వంసం,కక్షపూరిత పరిపాలన తప్ప రాష్ట్ర అభివృద్ధి కోసం ఎలాంటి ఆలోచనలు చేసిన పాపాన పోలేదని, కనీసం అధ్వానంగా ఉన్న రహదారులను సైతం మరమ్మతులు చేయలే దని,ప్రజలకు ఉపాధి కల్పించే ఎన్నో పారిశ్రా మిక సంస్థలను తరిమేసారని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలంటే పారిశ్రామికవేత్తలు వేత్తలు భయపడే పరిస్థితికి వచ్చిందని అందు వలనే ప్రజలు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గత వైసిపి పార్టీకి తగిన బుద్ధి చెప్పి చంద్రబాబు నాయుడు నాయకత్వం లో న్ డి ఎ కూటమి కి ఓటు వేసి చారిత్రక విజయాన్ని అందించారని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి పరుగులు పెట్టిస్తున్నారని అందులో భాగంగా రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలలో పూర్తిగా పాడైపోయిన రహదారులు అన్నిటిని పునర్నిర్మించడం జరిగిందని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని ఎన్నో సంక్షేమ పథకాలు కూడా ప్రవేశ పెట్టడం జరిగిందని ముఖ్యంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, గురువారం నుండి తల్లికి వందనం పథకం ద్వారా ఒక కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి రూ.15000 చొప్పున తల్లుల బ్యాంక్ ఖాతాలో వేయడం జరుగుతుందని, ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు దశలవారీగా ప్రజలకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రాశి అప్పలరాజు, బోయి వెంకటరమణ, టిడిపి,జనసేన, బిజెపి అధ్యక్షులు నాగోతి సత్యనారాయణ,దేవర శివ, నాగరాజు సుబ్బరాజు, టిడిపి వార్డు ప్రధాన కార్యదర్శి ఈగల రవికుమార్, చలమూరి శ్రీనివాసరావు, టిడిపి మహిళ నాయకులు భోయి రమాదేవి, సరస్వతి, వియ్యపు సునీత, అనిత, ప్రమీల దేవి, అన్నపూర్ణ, కొండపు రాజు, ముచ్చి రామనాయుడు, జోగేశ్వర్ పాత్రో, కంబపు కామరాజు, వంక సూరిరాజు, ఓలేటి శ్రావణ్, మోకర రవికుమార్, మదీనా, బొడ్డేపల్లి రంగారావు, కర్రోజు గోవిందరావు, కొత్తల శ్రీనివాసరావు, నారాయణ శెట్టి చక్రపాణి, మాచర్ల నాగేశ్వరరావు, సూర్య, పిడుగు ప్రసాద్, జనసేన నాయకులు సూరిబాబు, శ్రీను,సతీష్, నరేష్,రామకృష్ణ రెడ్డి,అనిల్, బిజెపి నాయకు లువెంద అప్పారావు తులసి రెడ్డి.పోతిన ప్రసా దు, దుర్గాని రాము,వీరయ్య టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వరి విత్తనాలు అందుబాటు లో

**మండల వ్యవసాయ అధికారిణి ఉమాదేవి వెల్లడి**



కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 12: కొయ్యూరు మండలం లో సంబంధిత రైతు సేవా కేంద్రాలు యందు వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారిణి ఉమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముందుగా దీనిలో భాగంగా ప్రతి ఒక్క రైతు సేవా కేంద్ర సిబ్బంది వచ్చినటువంటి వరి విత్తనాలకు మొలక శాతాన్ని కట్టలని సిబ్బందికి సూచించడం జరిగింది అదేవిధంగా రైతులకు ఒక ఎకరాకి 20 కేజీలు ధాన్యాన్ని వేయాలని చెప్పడం జరిగింది మరియు మనకి వచ్చినటువంటి ధాన్యం ఒక బస్తా కి 30 కేజీలు కాబట్టి 1.5 ఎకరాకి సరిపోతదని కూడా వ్యవసాయ అధికారులు వారు రైతులకు సూచించడం జరిగింది. కావున రైతులు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉమాదేవి కోరారు.

## గిరిజన విద్యారంగంలో పలు సమస్యలు పరిష్కరించండి.

- గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్ల సురేష్ డిమాండ్.



గుమ్మలక్ష్మీపురం జూన్ 12.పెన్ పవర్.ఇటీవలే ఐటీడీఏ పరిధిలో గిరిజన ఆశ్రమాల పాఠశాల లో ఉన్న సమస్యలు అధికారులు పరిష్కరించండి.ఆశ్రమాలలో సరైన వసతులు సదుపాయాలు లేక అరకొర భవనాలలో పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బందిలు కూడ ఇబ్బందులు పడుతూ చదువులు సాగిస్తున్నారు. వసతి గృహాలలో బోధనేతర సిబ్బందిలు మరియు వంట కుకులు.కమాటీలు, వర్కర్లు లేరు. సిబ్బంది లను నియమించాలి. ఆశ్రమాలలో ఆరోగ్య సిబ్బందిను వేస్తామని ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మొదటి సంతకం పెట్టియున్నారు. కాని సంవత్సరం గడుస్తున్న ఆరోగ్య సిబ్బంది లో భర్తీ చేయలేదు. ఈ మధ్య సెలవులలో కొటికిపెంట ఏకలవ్య పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని అనారోగ్యంతో సాలూరు ఆస్పత్రిలో విద్యార్థి మరణించింది.ఇకనైనా ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్య సిబ్బందిలను నియమించాలి. విద్యార్థులకు విద్యా వైద్యం సక్రమంగా అందించాలి. విద్యార్థులకు సక్రమంగా మెనూ అమలు చేయాలి. బాలికల వసతి గృహాలకు ప్రహరీ గోడలు నిర్మించాలి. బ్యాక్ లాగ్ పోస్టు భర్తీ చేయాలి. గిరిజన విద్యాలయాలు పలు సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు చేపట్టాలని గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్ల సురేష్ తదితరులు నాయకులు కోరుతున్నామని. అన్నారు.

## స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలని డిమాండ్




**ప్లాంట్లో అక్రమంగా తొలగించిన కాంట్రాక్ట్ కార్మికుల్ని విధుల్లోకి తీసుకోవాలి**

విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 12 :జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఏఐటియుసి జాతీయ కౌన్సిల్ పిలుపుమేరకు స్టీల్ ప్లాంట్లో అక్రమంగా చట్ట విరుద్ధంగా తొలగించిన 4,500 మంది కాంట్రాక్ట్ కార్మికుల్ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాని ఉద్దేశించి ఏఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు డి. ఆది నారాయణ ప్రసంగిస్తూ ఈరోజు దేశవ్యాప్తంగా విశాఖస్టీల్ పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలియజేశారు. అశేష త్యాగాలతో నిర్మితమైన విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రభుత్వంగా పరిశ్రమగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టాలని చూస్తున్నారని అన్నారు. 40 ఏళ్లుగా విశాఖ స్టీల్ ప్లాంట్ కి సొంత గనులు కేటాయించకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే నేడు నష్టాలు చవిచూస్తుందని తెలియజే శారు .ముడి సరుకు టన్ను 600 రూపాయలకి రావలసింది 6000 కి నేడు కొనవలసి వస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న భారీ పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్ ని రక్షించే విధంగా చర్యలు చేపట్టాలని తెలియజేశారు రాష్ట్ర ప్రయోజనాలు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలని స్టీల్ ప్లాంట్ కున్న భూములు కాపాడాలన్నారు.
ఈ కార్య క్రమంలో ఏఐటియూసీ జిల్లా అధ్య క్షులు ఎం మన్మధరా వు ఉపాధ్యక్షులు ఎస్కేరెహ మాన్ కే .సత్యనారాయణ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బి .వెంకట్రావు కార్యదర్శులు పి.చంద్రశేఖర్ పడాల గోవిందు నాగభూషణం, సిహెచ్ కాసు బాబు, అచ్యుతరావు తదిత రులు పాల్గొన్నారు

## నేడు సర్పంచుల శాంతియుత నిరసన ర్యాలీని జయప్రదం చేయాలి

- బకాయి పడ్డ 15 ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలి
- 1/70 చట్టం అమలు జీవో నెంబర్ 3 పునరుద్ధరణ చేయాలి
- రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు కుందేరి రామకృష్ణ



గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 12: గ్రామ పంచాయతీలకు రావలసిన 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలని,1/70 చట్టం అమలు మరియు జీవో నెంబర్ 3 పునరుద్ధరణ అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులో శుక్రవారం నిర్వహించే శాంతియుత నిరసన ర్యాలీకి అన్ని పంచాయతీల సర్పంచులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ గ్రామపంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు 1121.50 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను పక్కదారి పట్టించి గ్రామాభివృద్ధి లను నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున 15వ ఆర్థిక సంఘం నిధులను పంచాయతీలకు జమ చేయాలని, అలాగే జీవో నెం 3ను పునరుద్ధరించి 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని శాంతియుత నిరసన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున 11 మండలాలలో ఉన్న అందరు సర్పంచులు విధిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# జిల్లా స్థాయి యోగా పాటల పోటీలకు నేరుగా అవకాశము

● కలెక్టర్ దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 12:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నెల రోజుల యోగా కార్యక్రమాలు ప్రజలలో మంచి మార్పులు తీసుకొస్తున్నాయని పాడేరు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా అధికారులు, ఎంపీడీవోలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన మాట్లాడారు.జూన్ 14న జరిగే యోగా కార్యక్రమాల కోసం మండల సచివాలయాల్లో నమోదైన యోగ వెన్యూలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి యోగ కేంద్రంలో 40 నుండి 50 మంది పాల్గొనే విధంగా, యోగ నిపుణుల సమక్షంలో యోగ సాధన చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 352 సచివాలయాల్లో 3300 యోగా వెన్యూలు ఇప్పటికే నమోదు అయినట్లు వెల్లడించారు. ఈ వివరాలను సచివాలయాల లాగిన్లలో పొందుపర్చాలని తెలిపారు.అదేవిధంగా, యోగా పాటల పోటీలు కూడా ఏర్పాటు చేయబడుతున్నాయని, గ్రామ, మండల స్థాయిలలో పాల్గొనలేని వారు జిల్లా స్థాయిలో నేరుగా ఈ పోటీల్లో పాల్గొనవచ్చని కలెక్టర్ సుభవార్త చెప్పారు. జూన్ 13, 14 తేదీలలో జరగనున్న యోగా పాటల పోటీల్లో తెలుగు, హిందీ, ఆంగ్ల భాషలలో ఎవరికీ నచ్చిన భాషలో పాటలు పాడవచ్చని వివరించారు. జిల్లాలో విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని, రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారికి రూ.1,00,000 నగదు బహుమతి లభిస్తుందని చెప్పారు.పోటీలో పాల్గొనదలచిన వారు జేసి లాగిన్ ద్వారా తమ పేర్లు నమోదు చేయవచ్చని, లేదా ఆయుష్ విభాగం డాక్టర్ మౌనిక (ఫోన్ నంబర్: 9381148549)ను సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు.కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, యోగా ద్వారా ప్రజల జీవన విధానంలో శారీరక, మానసిక, విజ్ఞాన పరంగా మంచి మార్పులు రావడాన్ని గమనిస్తున్నామని చెప్పారు.



ఇటీవల 21 వేల మంది విద్యార్థులతో సూర్యనమస్కారాలు చేయించి ప్రపంచ రికార్డు సాధించిన విషయాన్ని గుర్తు చేస్తూ, జూన్ 21న విశాఖపట్నం బీచ్ రోడ్‌లో జరిగే ఐదు లక్షల మందితో నిర్వహించనున్న భారీ యోగా కార్యక్రమంలో గిరిజన విద్యార్థులు 25 వేల మందితో గిన్నిస్ రికార్డు సాధనకు సన్నద్ధమవుతున్నారని వివరించారు.

## టిడిపి ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ తొలి వార్షికోత్సవ వేడుకలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 12**:తెలుగు దేశం, బిజెపి, జనసేన కూటమి ఏర్పడి సార్వత్రిక ఎన్నికల ద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఏడాది పూర్తి అయ్యిన సందర్భంగా పాడేరు లో తొలి వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో జరిగాయి.వేడుకల మొదట్లో, గిడ్డి ఈశ్వరి స్వగృహం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు తెలుగుదేశం శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, సుపరిపాలన కోసం మద్దతు తెలిపిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గిడ్డి ఈశ్వరి "ప్రజల అవసరాలకు అనుగుణంగా సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వం ముందుకు నడుస్తుంది" అని పేర్కొన్నారు. ముఖ్యంగా, "సూపర్-6" పథకంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రకటించారు.ఈ సందర్భంగా ఆమె వివరిస్తూ, "తల్లికి వందనం పథకం" కింద ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న ప్రతి విద్యార్థి తల్లుల ఖాతాల్లో 15 వేల రూపాయలు జమ చేసే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అలాగే, ఈ నెలలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయలు, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్ సౌకర్యం అందించే ప్రణాళికను ప్రకటించారు. ప్రభుత్వం గిరిజనుల ప్రగతికి ప్రత్యేక కృషి చేస్తున్నది. గత ఏడాది కాలంలో గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పన, తాగునీటి సమస్య పరిష్కారం, విద్యా మరియు వైద్య సేవలను మెరుగుపర్చడానికి ప్రభుత్వం పూర్తి కృషి చేస్తున్నది" అని చెప్పడం ద్వారా, అభివృద్ధి కార్యక్రమాలు సాదించబడ్డాయని తెలిపారు.

అంతేకాక, నిరుద్యోగ భృతి పథకాన్ని త్వరలోనే అమలు చేయనున్నామని వెల్లడించారు. తల్లికి వందనం పథకం: ఒక్కో విద్యార్థి తల్లి ఖాతాలో నగదు జమ.అన్నదాత సుఖీభవ రైతులకు రూ.20,000.ఉచిత బస్ సౌకర్యం: మహిళలకు.నిరుద్యోగ భృతి త్వరలో అమలు వంటి సంక్షేమ కార్యక్రమాలు తీసుకువస్తుందని తెలిపారు.

ఈ ఏడాది కాలంలో, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యతనిచ్చింది, మరియు గిరిజనుల అభివృద్ధిలో చరిత్ర సృష్టించడానికి కృషి చేసింది. ఈ కార్యక్రమంలో ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి పాడేరు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నాయకుడికి, కార్యకర్తకు, అధికారులకు ఎం.పీ.భరత్ కృతజ్ఞతలు






**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూన్ 12 :**ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, సంక్షేమం, అభివృద్ధి, ప్రజల మేలు అనే ధ్యేయంతో పాలనలో ఏడాది పూర్తి చేసు కున్న సందర్భంగా గురువారం విశాఖ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు తో కలిసి నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న విశాఖ ఎంపీ భరత్ అనంతరం విశాఖ ఉత్తర నియోజకవ ర్గంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి "ఏడాది పండుగ"ను ఘనంగా జరుపుకున్నారు.ఈ ఏడాది ప్రజలతో నడిచి, వారి సమస్యలపై స్పందించి, పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం గర్వంగా ఉంది అని ఎంపీ శ్రీభరత్ గారు వెల్లడించారు.అలానే రానున్న రోజులో మీ అందరి ఆశీర్వాద బలంతో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తీసుకు రావాలని ఎం.పీ.భరత్ సంకల్పించారు. సుపరి పాలనలో వేసిన తొలి అడుగు ప్రజల్లో నమ్మకా న్ని, భరోసాను కలిగించింది అని, ఈ విజయాన్ని సాధించడంలో సహకరించిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు, అధికారులకు ఎం.పీ.భరత్ కృతజ్ఞతలు తెలిపారు.ఇంక మీద వేసే ప్రతి అడుగు కూడా మరింత విజయవంతంగా ఉండాలని ఈ సంధర్భంగా విశాఖ ఎం.పీ.భరత్ తెలియజేసారు.

## కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావడంతో సంబరాలు



● కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి.
● తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం డబ్బులు జమ.
● మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్ రాయ్, వనభసింగి సర్పంచ్ లక్ష్మణ్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 12.**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో కూటమి నేతలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువారం మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ దుష్పరిపాలన నుండి విముక్తి పొంది, కూటమి ప్రభుత్వం ఏర్పాడి నేటికి ఏడాది పూర్తి కావటంతో విజయోత్సవ సంబరాలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్న మన్నారు. రాష్ట్రంలో కమ్ముకున్న చీకట్ల నుండి వెలుగు వైపు నడిపిస్తూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగులేనప్పటికీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తుందన్నారు. ముఖ్యమంత్రి క్లిష్ట పరిస్థితుల్లోనూ సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని కేవలం ఒక ఏడాది లోనే రాష్ట్రంలో గణనీయమైన మార్పు తీసుకు వచ్చారన్నారు. సంక్షేమ పథకాల అమలులో మాట మీద నిలబడే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలోనే నెంబర్ వన్ గా నిలపడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారన్నారు. తల్లికి వందనం ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉన్న ప్రతీ విద్యార్థిని విద్యార్థులకు 15వేల రూపాయలు 'తల్లికి వందనం' పథకం కింద నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నామని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షలకు పైగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో 8,745 కోట్లు జమ కానున్నాయని, దాదాపు 93శాతం మంది విద్యార్థినీ విద్యార్థుల తల్లులకు అండగా నిలుస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుండి అమల్లోకి రానుందన్నారు. మెగా డీఎస్సీ, అన్నా క్యాంటీన్లు, దీపం పథకం2 వంటి హామీల అమలుకు సైతం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిరహక కార్యదర్శి పి కామేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ ఎం చిన్నిబాబు, బి రామారావు, యూనిట్ ఇంచార్జ్ ఎం ప్రభాకర్, ఎం బీమన్నా, మాజీ ఎంపీటీసీ పి మత్యరాజు, సీనియర్ నాయకులు ఆర్ సీతారామ్, జి సుభాష్,కె మధు, వి రామన్న, వార్డ్ నెంబర్ కె బలరాంలు పాల్గొన్నారు.

## చింతలూరు లో సామూహిక అక్షరాభ్యాసం





**చింతపల్లి పెన్ పవర్ జూన్ 12:**-చింతపల్లి మండలం పెద బరడ పంచాయతీ, చింతలూరు అంగన్వాడి కేంద్రం నందు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం,సంపూర్ణ అక్షరాభ్యాసము లో భాగంగా గురువారం రోజున నిర్వహించడం జరిగింది.2 1/2 సం,, నుండి 3,, సం పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమును చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఎ సిడిపి ఓ ఎం రామలక్ష్మి పర్యవేక్షకులు గౌరీ, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు హాజరయ్యి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

## కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావడంతో సంబరాలు



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 12.**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలో కూటమి నేతలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గురువారం మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ దుష్పరిపాలన నుండి విముక్తి పొంది, కూటమి ప్రభుత్వం ఏర్పాడి నేటికి ఏడాది పూర్తి కావటంతో విజయోత్సవ సంబరాలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్న మన్నారు. రాష్ట్రంలో కమ్ముకున్న చీకట్ల నుండి వెలుగు వైపు నడిపిస్తూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగులేనప్పటికీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తుందన్నారు. ముఖ్యమంత్రి క్లిష్ట పరిస్థితుల్లోనూ సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని కేవలం ఒక ఏడాది లోనే రాష్ట్రంలో గణనీయమైన మార్పు తీసుకు వచ్చారన్నారు. సంక్షేమ పథకాల అమలులో మాట మీద నిలబడే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలోనే నెంబర్ వన్ గా నిలపడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారన్నారు. తల్లికి వందనం ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉన్న ప్రతీ విద్యార్థిని విద్యార్థులకు 15వేల రూపాయలు 'తల్లికి వందనం' పథకం కింద నేరుగా తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నామని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షలకు పైగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో 8,745 కోట్లు జమ కానున్నాయని, దాదాపు 93శాతం మంది విద్యార్థినీ విద్యార్థుల తల్లులకు అండగా నిలుస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుండి అమల్లోకి రానుందన్నారు. మెగా డీఎస్సీ, అన్నా క్యాంటీన్లు, దీపం పథకం2 వంటి హామీల అమలుకు సైతం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిరహక కార్యదర్శి పి కామేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ ఎం చిన్నిబాబు, బి రామారావు, యూనిట్ ఇంచార్జ్ ఎం ప్రభాకర్, ఎం బీమన్నా, మాజీ ఎంపీటీసీ పి మత్యరాజు, సీనియర్ నాయకులు ఆర్ సీతారామ్, జి సుభాష్,కె మధు, వి రామన్న, వార్డ్ నెంబర్ కె బలరాంలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు







**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 12 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా

ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

తనయుడు టీడీపీ యువనేత మౌర్య సింహ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన విజయోత్సవ సంబంరాల ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మౌర్య సింహ కూటమి నాయకులు, కార్యకర్తలు సమక్షంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి,

కేక్ కట్ చేసి మిఠాయి తినిపించుకున్నారు. ఈ సందర్భంగా మౌర్య సింహ మాట్లాడుతూ కూటమి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, పథకాలు అమలు జరుగుతున్నాయిని

ఏడాది పాలన పూర్తిచేసుకున్న రోజు విద్యార్థిని, విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారావారి ఖాతాలోకి నగదు జమ కావడం ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు దాడి వెంకటరమేష్, బొమ్మిడీ రమణ, తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులు బాలసుబ్రహ్మణ్యం, నరిపిన్ని సత్తిరాజు, నందవరపు సోములు, దాడి రమేష్ నాయుడు, కంపర ఆనంద్, యలమంచిలి ప్రసాద్, ప్రదీప్, ఆయతంశెట్టి గోపీ, మూర్తి పట్నాయక్, నరవ పైడిరాజు, మళ్ల అప్పారావు, నరవ అనూష, ఏ. సీతారాం, శరగడం అరుణ్, గండేపల్లి కనకకుమార్, పిడుగు మంగలక్మి, దాడి సురేష్, దాడి పాణికుమార్, ననేపల్లి జయశంకర్, గవ్వ భాస్కర్, అల్లం రమేష్, కొల్లి అప్పారావు, పట్నాల అరుణ్, అలజంగి శ్రీను, రవి, కొండ, తతబాబు, పొరమరశెట్టి ప్రసాద్, సువ్వాడ మురళి, బొత్స శ్రీను, శివ, వర్మ, గణేష్, తావుడు, పద్మ, సరిమాల గౌరీ, హిందు, కళా, కానక, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలో నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది









టిడిపి పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు

**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 12 :** విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించుటకు విద్యావ్యవస్థలో పలు మార్పులకే రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని విశాఖ తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు నందవరపు సోములు అన్నారు.

గ్రేటర్ విశాఖ 92వ వార్డు, పద్మనాభనగర్ గ్రామంలో ప్రభుత్వ మండల ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో విద్యార్థులకు పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పిస్తుందని, కేజీ నుండి పీజీ వరకు విద్యావ్యవస్థలో సమూల మార్పుల కోసం టెక్నాలజీని జోడించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా 15,000 రూపాయలు అందరికీ ఇవ్వడం జరుగుతుందని, ఒక ఇంట్లో ఇద్దరు ఉన్న ముగ్గురు ఉన్నా ఇస్తున్నారని, అలాగే నాణ్యమైన సన్న బియ్యంతో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన స్కూల్ యూనిఫాంలో కూడా ఈ సంవత్సరం నుంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు యూనిఫామ్ దుస్తులు, టెక్స్ట్ బుక్స్ ను నందవరపు సోముల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉమారాణి ఉపాధ్యాయులు శోభారాణి, పేరి నాయుడు, జగదీష్, తదితరులతోపాటు పాఠశాల చైర్మన్ బి కృష్ణవేణి, పలువురు పేరెంట్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ వ్యాపారంతో సంపాదించిన ఆస్తులు సీజ్

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, జూన్ 12 :**ఒడిస్సా రాష్ట్రం కోరాపుట్ జిల్లాకు చెందిన గంజాయి వ్యాపారి పతి ఖిల అలియాస్ గురుకు చెందిన రూ.42.70 లక్షల విలువైన ఆస్తులను ఫ్రీజ్ చేసామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,విజయనగరం జిల్లా ఎస్.కోట పోలీసు స్టేషను పరిధిలో నమోదైన గంజాయి కేసులో నిందితుడిగా అరెస్టుకాబడిన గంజాయి వ్యాపారి అయిన ఒడిస్సా రాష్ట్రం, కోరాపుట్ జిల్లా నందపూర్ మండలం, బసుపుట్ గ్రామం, సోబాపుట్ వార్డుకు చెందిన పతి ఖిల అలియాస్ గురు 32 సం.లు కు చెందిన రూ.42,70,000/- ల విలువైన స్థిర, చరాస్తులను అటాచ్ చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూన్ 12న తెలిపారు.ఒడిస్సా రాష్ట్రం, కోరాపుట్ జిల్లా నందపూర్ మండలం, బసుపుట్ గ్రామం, సోబాపుట్ వార్డుకు చెందిన పతిఖిల అలియాస్ గురు 32 సం.లు ఆదేశాలతో ఇద్దరు వ్యక్తులు 200కిలోల గంజాయిని అక్టోబరు 6, 2024న తరలిస్తూ ఎస్.కోట పట్టణం పందిరప్పన్న జంక్షన్ వద్ద ఎస్.కోట పోలీసులకు పట్టుబడ్డారన్నారు. పట్టుబడిన నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు గంజాయి అక్రమ రవాణకు కారకులైన ప్రధాన నిందితుడిగా పతిఖిల అలియాస్ గురును ఎస్.కోట పోలీసులు గుర్తించి, అతడిని అక్టోబరు 10, 2024న అరెస్టు చేసి, విశాఖప ట్నం సెంట్రల్ జైలుకు రిమాండు నిమిత్తం తర లించారన్నారు. విచారణలో నిందితుడు పతి ఖిల అలియాస్ గురు గత కొన్ని సంవత్సరాలు గా గంజాయి అక్రమ రవాణ చేస్తూ, వివిధ ప్రాంతాలకు గంజాయిని తరలిస్తున్నట్లు, వచ్చిన అక్రమ సంపాదనతో రూ.42,70,000/-

ల విలువైన స్థిర, చరాస్థులను సంపాదించిన ట్లుగా గుర్తించామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇటీవల ప్రభుత్వం గంజాయి అక్రమ రవాణను నియంత్రించుటలో భాగంగా గంజాయి వ్యాపారంతో కూడబెట్టిన అక్రమ ఆస్తులను అటాచ్ చేయాలని నిర్ణయించి, ఉత్తర్వులు జారీ చేయడంతో, చర్యలకు ఉపక్రమించామన్నారు.

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఇచ్చిన ఆదేశాలతో ఎస్.కోట ఇన్స్పెక్టరు వి.నారాయణమూర్తి ఈ కేసులో మరింత లోతైన విచారణ చేపట్టి, నిందితుడు పతి ఖిల అలియాస్ గురు కోరాపుట్ జిల్లా సోబాపుట్లో రూ.40 లక్షల విలువైన 10 సెంట్ల స్థలంలో ఇంటిని నిర్మించినట్లుగా గుర్తించామన్నారు. అదే విధంగా రూ.1.50 లక్షల విలువైన ఎపి 31 టిజి 4002 నంబరు గల ఆటో మరియు రూ.1.20 లక్షల విలువైన ఒడి 10వి 6297 నంబరు గల టివిఎస్ అపాచె మోటారు సైకిలును కొనుగోలు చేసినట్లుగా గుర్తించామ న్నారు. అంతేకాకుండా, సునాబెడలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకు ఖాతకు ఏప్రిల్ 21, 2023న రూ.38,28,816/ల నగదు జమయినట్లుగా గుర్తించామన్నారు. ఇవికాకుం డా గంజాయి వ్యాపారుల నుండి పతి ఖిల అలియాస్ గురు బ్యాంకు ఖాతాకు పలుమార్లు రూ.6.87 లక్షల నగదు జమ అయినట్లు, నగదు బదిలీ చేసిన వ్యక్తులు కూడా గంజాయి వ్యాపారాలు సాగిస్తూ, పోలీసులకు పట్టుబడిన వారేనని, వారిపై కూడా రాజస్థాన్, మహారాష్ట్ర, అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి అక్రమ రవాణ కేసులు ఉన్నట్లుగాగుర్తించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. నిందితు డు పతి ఖిల అలియాస్ గురు (32 సం.లు) గంజాయి అక్రమ రవాణను లాభసాటి వ్యాపారంగా భావించి, గంజాయి అక్రమ రవాణకు పాల్పడు తున్నట్లుగా గుర్తించినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. విచారణలో భాగంగా జిల్లా ఎస్పీ వకుల్ ఉందల్, అదనపు ఎస్పీ పి. సౌమ్యలత ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, పలు రికార్డులను,డాక్యుమెంట్లును తనిఖీ చేసి, నిందితుడు పతి ఖిల అలియాస్ గురు గత కొన్ని సంవత్సరాల్లో ఇంటిని నిర్మించి, ఆటో, మోటారు సైకిలును కొనుగోలు చేసినట్లు, సంపాదించిన అక్రమ ఆస్తుల విలువ రూ.42. 70 లక్షలు ఉంటుందని,నిందితుడి అక్రమ ఆస్తులను ఎవరికీ విక్రయించకుండా చట్ట పరిధిలో ఫ్రీజ్ చేసినట్లుగా నోటీసులు కూడా జారీ చేసామన్నారు. ఫ్రీజ్ చేసిన ఆస్తులు కోలకతాలోని కాంపింటెంట్ అధారిటీ పరిధిలోకి వెళ్ళిపోయినట్లు, సదరు ఆస్తులను ఎవరి కొనుగోలు చేసినా, చెల్లనేరమని, ప్రజలు గమనించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

ఈ ప్రక్రియలో క్రియాశీలకంగా పని చేసిన అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, ఎస్.కోట ఇన్స్పెక్టరు వి.నారాయ ణమూర్తి మరియు ఇతర పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

# మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు జన్మదిన వేడుకలు








సేవా కార్యక్రమాలతో అభిమానుల శుభాకాంక్షలు

**చింతపల్లి పెన్ పవర్ జూన్ 12:-** ఉమ్మడి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు జన్మదిన వేడుకలు గురువారం చింతపల్లి మండల కేంద్రంలో ఆయన అభిమానులు, యువత ఆధ్వర్యంలో అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి బాలరాజు పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా పసుపులేటి బాలరాజు మన్యం ప్రాంత అభివృద్ధికి చేసిన కృషి అమోఘమని ఆయన అభిమానులు గుర్తు చేసుకున్నారు. ప్రతి గిరిజన గ్రామానికి కనీస మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, సీసీ రహదారులు, కనెక్టివిటీ రోడ్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మన్యం వాసులకు ఆయన ఆరాధ్యుడయ్యారని కొనియాడారు. మారుమూల గ్రామాలలో సైతం త్రాగునీటి ట్యాంకులను ఏర్పాటు చేసి ఇంటింటికి తాగునీటి సౌకర్యం కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా గిరిజన ప్రాంతంలో ప్రతి మండలానికి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల మంజూరుకు, గిరిజన నిరుద్యోగ యువత కోసం యువ శిక్షణా కేంద్రాల (వైటీసీ) ఏర్పాటుకు బాలరాజు విశేష కృషి చేశారని అభిమానులు తెలిపారు. మారుమూల గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలకు సోలార్ విద్యుత్తు ద్వారా వెలుగులు నింపిన ఘనత కూడా ఆయనదే అన్నారు. ఈ జన్మదిన వేడుకల సందర్భంగా బాలరాజు అభిమానులు చింతపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, రోగులకు పాలు, రొట్టె, మజ్జిగలను అందజేశారు. అలాగే సమాజ సేవలో ముందుండే పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి, వారికి నూతన వస్త్రాలను బహుకరించారు. జీకే వీధి, చింతపల్లి మండలాల నుంచి పెద్ద సంఖ్యలో యువత ఈ కార్యక్రమంలో పాల్గొని, బాలరాజు పట్ల తమ అభిమానాన్ని ప్రదర్శించారు. అనంతరం ఆయన అభిమానులు, యువత జన్మదిన కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాబోయే ఎన్నికలలో గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేసే బాలరాజుని ఎన్నుకుని మన్య ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని అభిమానులు ప్రజలకు విన్నవించారు.






# అత్యాచారం కేసులో నిందితుడికి 12 సం లు జైలు శిక్ష, జరిమానా

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం జూన్ 12 :** విజయనగరం జిల్లా ఆంధ్ర పోలీసు స్టేషనులో 2023వ సంవత్సరంలో నమోదైన అత్యాచారం కు పాల్పడిన కేసులో నిందితుడు మెంటాడ మండలం, కుంటినవలస గ్రామానికి చెందిన మాదిరెడ్డి అప్పారావుకి విజయనగరం మహిళా కోర్టు కమ్ 5వ ఎడిజె కోర్టు జడ్జి శ్రీమతి ఎన్.పద్మావతి గారు 12సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ.2వేలు జరిమాన విధిస్తూ జూన్ 12న తీర్పు వెల్లడించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. మెంటాడ మండలం కుంటినవలస గామానికి చెందిన నిందితుడు మాదిరెడ్డి అప్పారావు అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఒకామెను బలవంతంగా అత్యాచారంకు పాల్పడినట్లు ఇచ్చిన ఫిర్యాదుతో ఆంధ్ర

పోలీసు స్టేషనులో 2023సం॥లో అప్పటి ఆంధ్ర పోలీసు స్టేషన్ ఎస్.ఐ పి.సిద్దార్థ్ కేసు నమోదు చేయగా అప్పటి గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టరు ఎల్.అప్పల నాయుడు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు

తరలించగా, తరువాత దర్యాప్తు చేపట్టిన ఇన్స్పెక్టరు ఎన్.వి.ప్రభాకర్ నిందితుడిపై న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. న్యాయస్థానంలో నిందితుడు మాదిరెడ్డి అప్పారావు నేరంకు పాల్పడినట్లుగా సాక్ష్యాలు నిరూపితంకావడంతో విజయనగరం మహిళా కోర్టు కమ్ 5వ ఎ.డి.జె. కోర్టు న్యాయ మూర్తి ఎన్. పద్మావతి 12సం.లు కఠిన కారాగార శిక్ష మరియు రూ.2 వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారన్నారు.

ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎన్.శకుంతల వాదనలు విని పించగా, గజపతినగరం ఇన్స్పెక్టరు జి.ఎ.వి.ర మణ, ఆంధ్ర ఎస్సై కే.సీతారాం పర్యవేక్షణలో కోర్టు కానిస్టేబుల్ కె.సూర్యనారాయణ, సి.ఎం. ఎస్. కానిస్టేబుల్ సిహెచ్. సౌజన్య సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపర్చార న్నారు. ఈ కేసులో త్వరితగతిన నిందితుడికి శిక్షపడే విధంగావ్యవహరించిన దర్యాప్తు అధికారులు, ప్రాసిక్యూషన్ అధికారులను జిల్లాఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

# నూతన పాన్ షాప్ ను ప్రారంభించిన వైసీపీ నాయకుడు దొడ్డి కిరణ్





**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 12 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గం, 89వ వార్డు డి.ఆర్.నగర్ దరి సంతోష్ నగర్ దగ్గర ఉన్నటువంటి నూతన పాన్ షాప్ ను రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి దొడ్డి కిరణ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో రమణమ్మ, లక్ష్మి మరియు 88వ వార్డ్ వైఎస్సీపీ నాయకులు దాడి నూకరాజు, విశాఖ వెస్ట్ నియోజకవర్గం వైఎస్సీపీ యూత్ కన్వీనర్ నాగిరెడ్డి, కిరణ్, తులసి, రాంబాబు తదితర మహిళా కార్యకర్తలు, వార్డులో గల వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# బెహరాలో బిఎస్సి నర్సింగ్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణా తరగతులు



**పెందుర్తి, పెన్ పవర్, జూన్ 12 :** రాష్ట ప్రభుత్వం విడుదల చేసిన ఏపీ ఎన్ సెట్ (బిఎస్సి నర్సింగ్) చేయదలచిన విద్యార్దులకు నరవ బెహరా నర్సింగ్ కళాశాల చక్కని అవకాశాన్ని కల్పిస్తుంది. బి ఎస్సి నర్సింగ్ చదవాలనుకునే విద్యార్దులకు బెహరా కళాశాలలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తుందని బెహరా నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. హిందూమతి తెలిపారు. జులై 6వ తేదీన నిర్వహించనున్న ప్రవేశ పరీక్షలకు జూన్ 16వ తేదీ నుండి జూలై 5 వరకు ఉచిత ప్రవేశ తరగతులతో పాటు వసతి సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్దులు పూర్తి వివరాలకు 8919932100, 9398232787 నంబర్లను సంప్రదించగలరన్నారు.

# పగలు రాత్రి పని చేసిన అదే వేతనం

- అధికారులకు ఆటంకం లేకుండా విధి నిర్వహిస్తున్న గుర్తింపు లేని డ్రైవర్ ఉద్యోగం
- జీవీఎంసీ ఔట్సోర్సింగ్ డ్రైవర్లు మేయర్ కు వినతి



**విశాఖదక్షిణం, పెన్ పవర్, జూన్ 12 :** వేతనాలు పెంచాలని జీవీఎంసీ ఇంజినీరింగ్ విభాగం అవుట్సోర్సింగ్ డ్రైవర్లు నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు వినతి పత్రాన్ని గురువా రం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్ లో అందించారు.జీవీఎంసీలో ఎన్నో సంవత్సరాలుగా ఇంజనీరింగ్ విభాగం మరియు ఇతర ఉన్నతాధికారుల వద్ద ఉదయం నుండి రాత్రి వరకు విధులు సక్రమంగా నిర్వహిస్తూ, ఏ అధికారికి ఎటువంటి ఆటంకం కలగకుండా పనిచేస్తున్న మాకు ఎటువంటి గుర్తింపు లేదని, జీవీఎంసీ పబ్లిక్ హెల్త్ డ్రైవర్లు, వర్కర్లకు వేత నాలు పెరిగాయని, వారి వేతనాలతో పాటు ఇంజినీరింగు విభాగం అవుట్ సోర్సింగ్ డ్రైవర్లులకు విధులు నిర్వహిస్తున్న మాకు కూడా సమాన వేతనం రూ.24,500 పెంచేలా చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగం డ్రై వర్లు వినతి పత్రంలో పేర్కొని మేయరుకు అం దించారు.నగర మేయర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఔట్సోర్సింగ్ లోని ఇంజనీరింగ్ విభాగం డ్రైవర్లు గా విధులు నిర్వహిస్తున్న వారి విన్న పాన్ని పరిశీలించి తగిన న్యాయం జరిగేలా చర్య లు చేపడతానని మేయర్ వారికి తెలిపారు.

# ప్రజల ప్రభుత్వం... కూటమి ప్రభుత్వం

- ఏడాది పాలనలో అభివృద్ధి పరుగులు
- మార్కాపురంలో అంబరాన్ని అంటిన సంబరాలు
- భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కార్యకర్తలు
- మార్కాపురం, పొదిలి లలో తాగునీటి సమస్య తీరుస్తా
- ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి





**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ జూన్ 12**

అభి వృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి సీఎం చంద్ర బాబు, పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఎన్డీఏ పాలన సంవత్సరం పూర్తయిన సందర్భంగా మార్కాపురం పట్టణంలో శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని అల్లూరు పోలేరమ్మ దేవస్థానం నుండి సప్తగిరి లాడ్జి సెంటర్ వరకు సాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకవైపు ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, మరో వైపు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. గత సంవత్సర కాలంలో ఎన్డీఏ పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, గత ప్రభుత్వ హయాంలో ప్రజలు శోభకు గురయ్యారని అన్నారు. ఇప్పుడు సాక్షి యాజమాన్యం మహిళలను వేశ్య లగా చిత్రీకరించూడం దారుణం అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఏకైక మార్గం వెలుగొండ ప్రాజెక్టు అని, గత వైసిపి పాలనలో అది పూర్తి చేసినట్టు స్థూపం వేసి జగన్ రెడ్డి వెళ్లిపోయారని, వీరుని ఏమని పిలవాలో తనకు అర్థం కావట్లేదని అన్నారు. మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలిపారు.త్వరలోనే మార్కాపురం నియోజకవర్గంలో



అన్ని గ్రామాలకు త్రాగునీరు అందించడానికి 390 కోట్ల రూపాయలతో టెండర్లు త్వరలోనే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మార్కాపురం పట్టణం పొదిలి పట్టణాలకు త్రాగునీరు అందించడానికి 200 కోట్ల రూపాయలతో టెండర్లు పిలవబోతున్నామని అన్నారు. గ్రామాల్లో వచ్చే నాలుగు సంవత్సరాలలో సీసీ రోడ్లు వేస్తానని, పారిశ్రామికంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. అనంతరం ఎన్డీఏ పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజెపి ఇంచార్జ్ పివి కృష్ణారావు , అన్ని మండలాల తెలుగుదేశం,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన వైద్యులనే గర్భిణులు సంప్రదించాలి

### డిఎంహెచ్ఓ డాక్టర్ టి. వెంకటేశ్వర్లు



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూన్ 12**

గర్భిణులు అర్హలైన వైద్యులనే సంప్రదించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన ఛాంబర్ లో పిసిపియన్.డిటి యాక్ట్ జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశము నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గర్భిణులు నాటు వైద్యులను, ఆర్.ఎంపిలను ఆశ్రయించవద్దని చెప్పారు. ఆర్ఎంపిలు గర్భిణీస్త్రీలను అల్ట్రాసౌండ్ స్కానింగ్కు రిఫర్ చేయకూడదని, గర్భిణీస్త్రీలు, బాలింతలు క్రమం తప్పకుండా వైద్యుల సలహా మేరకు ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం పొందడం వలన మాతృమారణాలు, శిశు మరణాలు నియంత్రించవచ్చని చెప్పారు.9 నెలల గర్భిణీ సమయంలో కనీసం రెండుసార్లు స్కానింగ్ తప్పనిసరి అని, పిల్లల పెరుగుదల తెలుసుకునేందుకు, జన్యుపరమైన వ్యాధులు, అంగ వైకల్యాలు నిర్ధారించుట కోసం ప్రతీ గర్భిణీ స్త్రీ అర్హలైన వైద్యులనే సంప్రదించాలని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పటల్, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ నందు ఉచితంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా నాటు వైద్యులు, ఆర్ఎంపిలు గర్భిణీ స్త్రీలకు వైద్యం చేసినా, అల్ట్రాసౌండ్ స్కానింగ్ కు రిఫర్ చేసిన వారి వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి రాతపూర్వకంగా గాని, స్వయంగా కానీ ఫిర్యాదు చేయవచ్చునని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో విధిగా ప్రతి నెల 5 వ తేది లోపల ఫారం ఎఫ్ ఫామ్ పి.సి.పి.యన్.డి.టి వెబ్ పోర్టల్ నందు నమోదు చేయాలన్నారు. ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రులలో నిపుణుల కమిటీ ద్వారా అడిట్ నిర్వహించాలని కమిటీ సభ్యులకు తెలిపారు. 70 రోజులు గడువు తేదీ ముగిసియున్న స్కాన్ సెంటర్స్ రెన్యువల్స్, రిజిస్ట్రేషన్లను సర్టిఫికెట్స్ ఇవ్వాలని చెప్పారు. ఆడపిల్లల రేషియో తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ పి.సి.పి.యన్.డి.టి యాక్ట్ పై అవగాహన కల్పించాలని తెలిపారు. లింగ నిర్ధారణ గురించి ఎటువంటి వాణిజ్య ప్రకటనలు చేయకూడదని సూచించారు. అలా ఎవరైన స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు లింగ నిర్ధారణపై ప్రకటనలు ఇచ్చినట్లు తెలిసినట్లైతే వారిపై చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లాకలెక్టర్ ఆదేశాల ప్రకారం పి.సి.పి. యన్.డి.టి యాక్ట్ పటిష్ఠంగా అమలు చేయడంతో పాటు తప్పనిసరిగా జిల్లా అప్రపియేట్ అధారిటి నందు నమోదై సంబంధిత హాస్పటల్ చట్టంలోని సూచనలు ఖచ్చితంగా పాటించాలని, లేకపోతే తగు జరిమానా, జైలు శిక్ష విధిస్తారని తెలిపారు. జిల్లాలోని ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్లు, రిజిష్టర్ కాకుండా స్కానింగ్ కేంద్రాలు నిర్వహించిన యెడల పి.సి.పి.యన్.డి.టి యాక్ట్ ప్రకారం శిక్షార్హులని తెలిపారు. డివిజన్ పరిధిలో గల ఆసుపత్రుల యాజమాన్యాలు, డయాగ్నోస్టిక్ సెంటర్ల నిర్వాహకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలు పాటిస్తూ పి.సి.పి.యన్.డి.టి యాక్ట్ ను పటిష్ఠంగా అమలు చేయడంలో వారు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమములో డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ సూరిబాబు, సర్వజన ఆసుపత్రి ప్రసూతి విభాగ అధిపతి డాక్టర్ సంధ్యారాణి, సర్వజన ఆసుపత్రి చిన్న పిల్లల విభాగ అధిపతి డాక్టర్ తిరుపతి రెడ్డి, ఐ.అండ్ పి.ఆర్. ప్రతినిధి వేణుగోపాల్, సర్డ్స్ యన్.జి.ఓ. అధ్యకురాలు డాక్టర్ లక్ష్మి , డాక్టర్ పద్మజ, డాక్టర్ సౌజన్య , డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ శ్రీవాణి , డాక్టర్ శ్రవణ్ కుమార్, మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# వడి వడిగా... బడిబాట












**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్**

వేసవి సెలవులలో నిశ్శబ్దంగా ఉన్న పాఠశాలలు ఒక్కసారిగా పిల్లలతో సందడిగా మారాయి. ఆటపాటలతో మునిగి తేలిన చిన్నారులు గురువారం పాఠశాలలు పున ప్రారంభం కావడంతో బ్యాగులు చేతబట్టి బడిబాట పట్టారు. చాలా రోజుల తర్వాత కొత్తగా విద్యార్థులు బడిబాట పట్టడంతో కొంతమంది చిన్నారులు మారం చేశారు.వారిని తల్లిదండ్రులు వెంట తీసుకొని వచ్చి పాఠశాలల వద్ద వదిలేశారు. మరో కొంతమందిని తమ అవ్వతాతలు వెంట తీసుకొని వచ్చి బడి వద్ద దిగబెట్టారు. దీంతో ఇన్ని రోజులు బోసిపోయిన పాఠశాలలన్నీ మళ్లీ విద్యార్థులతో కళకళలాడుతూ కనిపించాయి.

## తాటిచెర్ల మోటు లో దర్గా అభివృద్ధికి 10,000 విరాళం అందజేసిన బోనేని వెంకటేశ్వర్లు యాదవ్

### బోనేనికి ధన్యవాదాలు తెలిపిన దర్గా కమిటీ సభ్యులు.



**కొమరోలు పెన్ పవర్ జూన్ 12**

కొమరోలు మండలం తాటిచెర్ల మోటు లో నూతనంగా నిర్మిస్తున్న దర్గా అభివృద్ధికి కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ 10 వేల రూపాయల విరాళం ప్రకటించి గురువారం దర్గా కమిటీ సభ్యులకు అందజేశారు. తాటిచెర్ల మోటు లో దర్గా నిర్మాణానికి ఆ గ్రామ ప్రజలు చర్యలు తీసుకున్నారు. ఆ మేరకు నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే దర్గా నిర్మాణానికి విరాళం ఇవ్వవలసిందిగా దర్గా కమిటీ సభ్యులు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ కు విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన వెంకటేశ్వర్లు యాదవ్ దర్గా నిర్మాణ అభివృద్ధికి తనవంతుగా 10,000 రూపాయలు విరాళం ప్రకటించి గురువారం దర్గా అభివృద్ధి కమిటీ సభ్యులు దూదేకుల ఖాదర్ బాషాకు అందజేశారు. దర్గా అభివృద్ధికి విరాళం అందజేసిన వెంకటేశ్వర్లు యాదవ్ కు దర్గా కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భూపాల్ ,మేకల పెద్ద నరసింహ, పాశం బాల వెంకటరెడ్డి, మీనిగ బాల వెంకటేశ్వర్లు,,తాటిచెర్ల వెంకటేశ్వర్లు ,బోగోలు నడిపి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరులో కరాటే విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ నిర్వహణ



**గిద్దలూరు పెన్ పవర్ జూన్ 12**

గిద్దలూరు సాయి టెక్నో స్కూల్ ఆవరణంలో కరాటే నేర్చుకున్న విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ను గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి బ్లాక్ బెల్ట్ సెవెంత్ డాన్ . సిద్ధార్థ కరాటే డు అకాడమీ ఏపీ వైస్ ప్రెసిడెంట్ నల్లూరి మోహన్ రావు జడ్జి గా వ్యవహరించారు. కరాటే మాస్టర్ సుబ్రహ్మణ్యంకు సంబంధించిన 40 మంది విద్యార్థులకు బెల్ట్ అప్గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మోహన్ రావు, గిద్దలూరు రూరల్ సీఐ జి రామకోటయ్యలు బెల్ట్ ల ప్రధానం చేశారు. పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్ అందించారు. ఈసందర్భంగా గిద్ద లూరు రూరల్ సీఐ జె. రామకోటయ్యమాట్లాడుతూ ప్రభుత్వం బాలికలకు ఉచిత కరాటే శిక్షణ ఇచ్చేలా ప్రోత్సహిస్తుందని, ప్రతి చిన్నారి ఆత్మ రక్షణ కొరకు కరాటే నేర్చుకోవాలన్నారు. సిద్ధార్థ కరాటే అకాడమీ చైర్మన్ మోహన్ రావు మాట్లాడుతూ సిద్ధార్థ అకాడమీ సర్టిఫికెట్ ప్రభుత్వ ఉద్యోగాలకు ఉపయోగపడుతుందని అంతేకాకుండా కరాటే తో ఆత్మవిశ్వాసం పెం పొందించుకొనవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సిద్ధార్థ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ జెవి. నారాయణ, వైస్ ప్రెసిడెంట్ ఎం.రంగారెడ్డి, సెక్రటరీ తిరుమల డిపో షబ్బీర్లతో పాటు సాయి టెక్నో స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభలను జయప్రదం చేయండి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ జూన్ 12**

చంద్రశేఖరపురం పట్టణంలోని ఎస్టీ కాలనీలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సమావేశమును సిపిఐ మండల సహాయ కార్యదర్శి గువ్వల నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి యస్ కె వై పెద్ద మస్తాన్ పాల్గొన్నారు పార్టీ కార్యకర్తలతో పలు అంశాలపై చర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభల ప్రాధాన్యతను తెలియజేశారు ప్రజల సమస్యలను కేంద్రంగా చేసుకొని పోరాట కార్యచరణను రూపొందించాలని అభిప్రాయపడ్డారు జిల్లా మహాసభను దర్శిలో జూన్ 21,22,23 తేదీలలో అలాగే రాష్ట్ర మహాసభలు ఒంగోలులో ఆగస్టు 23,24,25న జరుగుతాయని జయప్రదం చేయాలని కోరారు.

# రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు తోనే సాధ్యం

### మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్



**విజయపురిసౌత్ జూన్ 12 (పెన్ పవర్)** రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు తోనే సాధ్యమని మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా టీడీపీ,జనసేన నేతలు విజయపురిసౌత్ లోని అంబేద్కర్ సెంటర్ లో గురువారం కేకే కట్ చేశారు.ఈ సందర్భంగా మండల టీడీపీ అధ్యక్షుడు వీరాస్వామి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు తోనే సాధ్యం అన్నారు.కూటమి ప్రభుత్వం లో సీఎం చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి దూసుకుపోతుందన్నారు.అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి,జనసేన అధ్యక్షుడు రాహుల్,ఆడెపు కోటయ్య,బొబ్బిలి చంద్రశేఖర్,మత్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు,ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఊరే మార్క్,కట్టారాజు,మస్తాన్, చరణ్,బన్ను తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# నాలా చట్టం రద్దు

### - వ్యవసాయ భూములపై ప్రభావం
### - రియల్ ఎస్టేట్లో కొత్త ఆశలు

**పెన్ పవర్ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రతినిధి, జూన్, 12**

రాష్ట్ర ప్రభుత్వం నాన్-అగ్రికల్చరల్ ల్యాండ్స్ అసెస్మెంట్ (నాలా) చట్టాన్ని రద్దు చేయాలన్న నిర్ణయం రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో కీలక సంస్కరణగా పరిగణించబడుతోంది. ఈ చట్టం ఎప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టబడింది? దీని వల్ల లాభాలు, నష్టాలు ఏమిటి? ప్రస్తుత ప్రభుత్వం దీన్ని రద్దు చేయాలనే ప్రయత్నానికి;;కారణాలు ఏమిటి? ఈ అంశాలను తెలుసుకుందాం ... ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ ల్యాండ్ (కన్వర్షన్ ఫర్ నాన్-అగ్రికల్చరల్ పర్పసెస్) చట్టం, 2006 (చట్టం నం. 3 ఆఫ్ 2006) జనవరి 2, 2006న రాష్ట్ర శాసనసభలో ఆమోదించబడింది. ఈ చట్టం డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అమల్లోకి వచ్చింది. ఈ చట్టం 1963లోని నాన్-అగ్రికల్చరల్ ల్యాండ్స్ అసెస్మెంట్ చట్టాన్ని రద్దు చేస్తూ వ్యవసాయ భూములను వ్యవసాయేతర ఉపయోగాలకు (వాణిజ్య, పారిశ్రామిక, గృహనిర్మాణం) మార్చే ప్రక్రియను నియంత్రించడానికి రూపొందించబడింది.

**చట్టం ప్రవేశపెట్టడానికి కారణాలు**

2006లో నాలా చట్టం ప్రవేశపెట్టడానికి ప్రధాన కారణం వ్యవసాయ భూముల దుర్వినియోగాన్ని నియంత్రించడం మరియు భూ మార్పిడి ప్రక్రియను పారదర్శకంగా, చట్టబద్ధంగా చేయడం వంటి ప్రధాన కారణాలు ఉన్నాయి. ఆ కాలంలో రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న రియల్ ఎస్టేట్ రంగం, పట్టణీకరణ, మరియు పారిశ్రామిక అభివృద్ధి కారణంగా వ్యవసాయ భూములు విచ్ఛిన్నంగా వ్యవసాయేతర ఉపయోగాలకు మార్చబడుతున్నాయి. 1963 నుంచి అమలులో ఉన్న నాన్-అగ్రికల్చరల్ ల్యాండ్ అసెస్మెంట్ చట్టం పారదర్శకత లోపం వల్ల భూ మార్పిడి అనుమతులు రహస్యంగా జరిగాయి.;;1970 నుంచి 2005 వరకు 2 లక్షల వరకు వ్యవసాయ భూములు అక్రమంగా మార్పిడి చేయబడ్డాయని ఒక అంచనా ఉంది. ఈ ప్రక్రియలో అక్రమాలు, అవినీతి నివారణ కోసం, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఒక నిర్దిష్ట ప్రక్రియను రూపొందించారు. 2006 నాలా చట్టం ద్వారా వన్-టైమ్ కన్వర్షన్ ట్యాక్స్ (ఓటీసీ) విధించబడింది, ఇది విజయవాడ, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్లలో 2శాతం మరియు ఇతర ప్రాంతాల్లో 3శాతం రేటుతో లెక్కించబడింది.



**నాలా చట్టం వల్ల లాభాలు**

నాలా చట్టం భూ మార్పిడి ప్రక్రియను క్రమబద్ధీకరించింది. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీఓ) ఆమోదం తప్పనిసరి చేయడం ద్వారా అక్రమ మార్పిడులు తగ్గాయి. 2006 నుంచి 2018 వరకు ఈ చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయం (సుమారు రూ.500 కోట్లు) సమకూరిందని అంచనా ఉంది.;;ఈ నిధులు గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కోసం ఉపయోగించబడ్డాయి. వ్యవసాయ భూములను అనవసరంగా వ్యవసాయేతర ఉపయోగాలకు మార్చకుండా కొంతమేర నియంత్రణ సాధ్యమైంది.నాలా చట్టం వల్ల లాభాలు ఉన్నప్పటికీ, దీని అమలులో అనేక సమస్యలు ఎదురయ్యాయి. కన్వర్షన్ ట్యాక్స్ (2-3శాతం భూ విలువ) రియల్ ఎస్టేట్ డెవలపర్లు మరియు సామాన్య ప్రజలకు ఆర్థిక భారంగా మారింది. ఉదాహరణకు నరసరావుపేట లో 1 ఎకరం భూమి మార్కెట్ విలువ రూ.5 కోట్లు అయితే కన్వర్షన్ ట్యాక్స్ రూ. 15 లక్షల వరకు ఉండేది. భూ మార్పిడి కోసం ఆర్డీఓ ఆమోదం కోసం చట్టం ప్రకారం గరిష్ట సమయం 60 రోజుల వరకు వేచి ఉండాల్సి రావడం, అనేక కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 2007లో కృష్ణా జిల్లాలో ఈ చట్టం అమలు కారణంగా భూ రిజిస్ట్రేషన్లు పూర్తిగా స్తంభించాయి. రెవెన్యూ శాఖలో అవినీతి, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ చట్టం అమలు సమర్థవంతంగా జరగలేదని విమర్శలు వచ్చాయి.రియల్ ఎస్టేట్ డెవలపర్లు నాలా ట్యాక్స్తో పాటు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలకు;;కన్వర్షన్ ఛార్జీలు చెల్లించాల్సి రావడం వల్ల డబుల్ ట్యాక్సేషన్ సమస్య ఎదురైంది.



**ప్రస్తుత ప్రభుత్వం రద్దు నిర్ణయం**

2025 మార్చి 27న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రభుత్వం నాలా చట్టాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ల సమావేశంలో ప్రకటించింది.;;నాలా చట్టం అనవసరమైన పరిపాలనా సంక్లిష్టతలను సృష్టిస్తోందని, ఇది వ్యాపార సౌలభ్యానికి;;అడ్డంకిగా ఉందని ప్రభుత్వం భావిస్తోంది. క్రెడై ఆంధ్రప్రదేశ్ మరియు ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ వంటి సంస్థలు ఈ చట్టం రద్దు కోసం దీర్ఘకాలంగా ఒత్తిడి చేస్తున్నాయి. ఈ రద్దు ద్వారా రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెరిగి, ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుందని అంచనాగా ఉంది. ఆటోమేటిక్ భూ మార్పిడి విధానం ద్వారా, ట్యాక్స్ చెల్లించడం ద్వారా భూ మార్పిడి సులభతరం చేయాలని, ప్రజలు అనేక కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తొలగాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.



**రియల్ ఎస్టేట్ రంగం పెరుగుదల**

2024-25లో ఆంధ్రప్రదేశ్లో రియల్ ఎస్టేట్ రంగం 12శాతం వృద్ధి రేటును నమోదు చేసిందని క్రెడై నివేదికలు సూచిస్తున్నాయి. నాలా చట్టం రద్దు ద్వారా ఈ వృద్ధి మరింత పెరిగే అవకాశం ఉంది. ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అంచనా ప్రకారం నాలా చట్టం రద్దు ద్వారా రూ.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు రాష్ట్రంలోకి రాగలవని అంచనా వేసింది.;;నాలా ట్యాక్స్ రద్దు వల్ల ప్రభుత్వానికి సంవత్సరానికి రూ.100-150 కోట్ల ఆదాయ నష్టం వాటిల్లే అవకాశం ఉంది, కానీ ఇతర రంగాల ద్వారా ఈ నష్టాన్ని భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నాలా చట్టం రద్దు నిర్ణయం ఆంధ్రప్రదేశ్లో రియల్ ఎస్టేట్ మరియు పారిశ్రామిక రంగాలకు కొత్త ఊపిరి లభిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. అయితే ఈ చట్టం రద్దు వల్ల వ్యవసాయ భూముల సంరక్షణపై దీర్ఘకాలిక ప్రభావం పడనుంది. 2023లో ఏపీలో దాదాపు 12,000 ఎకరాల భూములు వ్యవసాయేతర భూములుగా మార్చబడ్డాయి. ఈ ప్రమాదాన్ని నివారించటానికి ప్రభుత్వం నాలా చట్టం రద్దు ద్వారా పారదర్శకత, సౌలభ్యం, మరియు ఆర్థిక వృద్ధిని సమతుల్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ

# 11 సంవత్సరాల సుపరిపాలన పూర్తి..

### బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు





**పెన్ పవర్, గుంటూరు, జూన్. 12:**

జిల్లాలోని వివిధ రకాల నిపుణులు డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్స్, చార్టెడ్ అకౌంట్స్, ఉపాధ్యాయులు లెక్చరర్స్, పారిశ్రామివేత్తలు , వ్యాపారస్తులు, స్టూడెంట్స్ వంటి వివిధ రకాల నిపుణులతో మేధావుల సమావేశం రాజేంద్రనగర్లో గల గొట్టిపాటి కళ్యాణ మండపం నందు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య వక్తగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ అతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ విష్ణువర్ధన్ రెడ్డి విచ్చేశారు. విచ్చేసిన అనంతరం మోడీ 11 సంవత్సరాల సుపరి పాలన మీద ఎగ్జిబిషన్ని ప్రారంభించి వీక్షించడం జరిగింది. అనంతరం అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.**

పాలనను సేవగా సేవను సంస్కారంగా రాజకీయాలలో మార్పు చేసిన వ్యక్తి శ్రీ నరేంద్రమోడి అని సత్యకుమార్ అన్నారు. పదవి రాగానే తమ కుటుంబ, బంధువుల ఆస్తి, పాస్తులను పెంచుకోవటం లేదా వారసత్వ రాజకీయాలకు శ్రీకారం చుట్టటమే చూస్తూ వస్తున్న ప్రజానీకం మోడీ నాయకత్వంలో "సబ్ కా సాత్-సబ్ కా వికాస్" స్ఫూర్తితో పాలనలో వస్తున్న మార్పును ప్రజానీకం స్పష్టంగా గమనిస్తున్నారని అన్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో విదేశాంగ విధానం మేలైన మార్గంలో పయనిస్తోందన్నారు. ఓవైపున మన గత వైభవ వారసత్వాన్ని నిలుపుకుంటూ దీర్ఘకాలంగా నిలిచిపోయిన ప్రజల ఆకాంక్షలను సాకారం చేస్తూ నరేంద్రమోదీ సర్కార్ 3వ అతి పెద్ద ఆర్థిక శక్తిగా అవతరించేందుకు దూసుకుపోతోందన్నారు.

ప్రధాని మోదీ గారి పాలన దేశ సమగ్ర ప్రగతికి అంకితమైంది. జాతీయ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమం, డిజిటల్ పరివర్తన, పేదరిక నిర్మూలన దిశగా సాగింది. దేశం ఆర్థికంగా బలపడింది. నాలుగవ ఆర్థిక శక్తిగా ఎదిగింది. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేసింది. ప్రధాని మోదీ పాలనలో.. పీఎం ఆవాస్ యోజన కింద పేదలకు 4.50 కోట్ల ఇళ్లను కట్టించారు. మరో 3 కోట్ల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆయుష్మాన్ భారత్ తో 50 కోట్ల మందికి పైగా ఆరోగ్య భరోసా కల్పించారు. రైతుల కోసం పీఎం కిసాన్, సాయిల్ కార్డ్, కిసాన్ క్రెడిట్ కార్డ్స్ తెచ్చారు. మహిళల ఆత్మాభిమానం నిలిపేలా 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించారు. ఉచిత వంట గ్యాస్, జన్ ధన్ యోజన, ముద్ర వంటి అనేక పథకాలు ప్రవేశపెట్టారు. మన యోగాకు ప్రపంచ ఖ్యాతి తెచ్చారు. "సబ్ కా సాథ్ సబ్ కా విశ్వాస్" మంత్రంతో సమ్మిళితమైన, అభివృద్ధి ప్రధానమైన, అవినీతి రహితమైన పాలనను ప్రధాని మోదీ అందిస్తున్నారు. అందుకే ఆయన్ని ప్రపంచం విశ్వ నాయకునిగా కీర్తిస్తోంది.

**"వికసిత్ భారత్" నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.**

నరేంద్రమోడీ చిన్నతనంలో వాళ్ల అమ్మగారు సుదూర ప్రాంతాల నుంచి మంచినీరు, వంట వండేందుకు కట్టెల పొయ్యి, కరెంటు లేకపోవటం, ఆడవాళ్ళకి మరుగుదొడ్లు లేకపోవడం ఇటువంటి విషయాలపై ఎంతో ఆలోచించి వారు ప్రధాన మంత్రి అయిన మరుక్షణమే మహిళల ఆత్మగౌరవానికి ఇబ్బంది లేకుండా ఉండడం కోసం మరుగుదొడ్లు నిర్మించారని అలాగే వంట వండేటప్పుడు కట్టెల పొయ్యి కష్టాల నుంచి దూరం చేస్తూ ఈరోజున ప్రతి గిరిజన గ్రామంలో కూడా ప్రతి ఇంట్లో గ్యాస్ పొయ్యి ఏర్పాటు చేశారని, వాటితో పాటు జల్ జీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి మంచి నీరు అందే విధంగా చేశారని వాటితోపాటు ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ కాకముందు చాలా గ్రామాలలో కరెంటు లేక చాలా గ్రామాలు చీకట్లో మగ్గిపోయిన రోజుల నుంచి గ్రామాలలో విద్యుత్ వెలుగులను తీసుకురావడంలో నరేంద్ర మోడీ ఎనలేని కృషి చేశారని తెలిపారు.

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ....**

నరేంద్రమోడీ గత 11 సంవత్సరాలుగా సంక్షేమాన్ని దేశ అభివృద్ధిని సమతూకంగా చూసుకుంటూ పరిపాలన చేస్తున్నారని అన్నారు. గత 11 సంవత్సరాలుగా పనిచేస్తున్న సమయంలో ఏ ఒక్క రోజు కూడా నరేంద్రమోడీ ప్రభుత్వం మీద అవినీతి స్కాములు, ఆరోపణలు, లేకుండా పాలన సాగించడం అనేది చాలా గొప్ప విషయం అని అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలనే సంకల్పంతో అసాధ్యాలను సుసాధ్యం చేసిన ఏకైక నాయకుడు ప్రధాని నరేంద్రమోడీ. 11 సంవత్సరాల మోడీ పాలనలో భారత ప్రగతి అంకెల్లో చెప్పుకుంటే ఇంత పురోగించామని ప్రపంచ వ్యాప్తంగా చాలామంది ఆశ్చర్యపోతున్నారని అన్నారు. 2014లో భారతదేశ నామినల్ జిడిపి సుమారు 2.1 ట్రిలియన్ యూఎస్ డాలర్లు 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో జిడిపి సుమారు 4.3 ట్రిలియన్ యుఎస్ డాలర్లు 11 ఏళ్లలో జిడిపి రెట్టింపు అయిందని అన్నారు. జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి తమనంపూడి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, బిజెపి సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు, మాజీ మంత్రివర్యులు శనక్కాయల అరుణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యడ్లపాటి స్వరూపరాణి, పార్లమెంటు సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, టుబాకో బోర్డు చైర్మన్, చిడిపోతు యశ్వంత్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు కార్యక్రమ కన్వీనర్ చరక కుమార్ గౌడ్, కోకన్వీనర్లు మంత్రి సుగుణ, దేసు సత్యనారాయణ, గోవాడ వెంకటకృష్ణారావు, మరియు నాయకులు ఈదర శ్రీనివాసరెడ్డి, పాలపాటి రవికుమార్, వెలగలేటి గంగాధర్, నేరెళ్ల మాధవరావు, కృష్ణారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు..

### గ్రూప్ సమస్యను

# రాజకీయం చేయొద్దు

### పోలేరమ్మ గ్రూప్ సభ్యులు ఆవేదన



**బెల్లంకొండ జూన్ 12 పెన్ పవర్**

గ్రూపులో నెలకొని ఉన్న కొద్దిపాటి సమస్యలను.. కొంతమంది రాజకీయం చేస్తున్నారని. నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన పోలేరమ్మ డ్రాక్రా మహిళా పొదుపు సంఘం సభ్యులు గురువారం తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ. గత మూడు సంవత్సరాల నుండి పోలేరమ్మ గ్రూపు సభ్యులుగా ఆర్గనైజర్ గా ఉన్న వల్లపు శ్రీలక్ష్మి. సభ్యుల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ. తీసుకున్న అప్పు జమ చేయకపోవడం. సకాలంలో తీసుకున్నప్పుడు చెల్లించకపోవడం. ఇలాంటి సమస్యలు పునరావతమవుతున్నాయని. రెండు మూడుసార్లు గ్రూప్ సభ్యులందరం కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యలు పునరావడం కాకూడదని మాట్లాడుకోవడం జరిగిందని అయినప్పటికీ అదే సమస్యలు మళ్లీ గ్రూపులో పునరావృతం చేస్తూ. సభ్యుల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకుంటుందని దీని కోసమే కొత్తగా డబ్బులు తీసుకునే సమయంలో ఈ సమస్యలు మళ్లీ రిపీట్ కాకుండా ఉండటం కోసం గ్రూపులోని తొమ్మిది మంది సభ్యులు. వల్లిపు శ్రీలక్ష్మిని తొలగించి. గ్రూప్ లో ఎలాంటి సమస్యలు పునరాగం కాకుండా ఉండటం కోసం అందరి అభిప్రాయం మేరకు గ్రూపులో మరో ముగ్గురిని కొత్త వ్యక్తులను జాయిన్ చేసుకోవడం జరిగింది. ఇదంతా గ్రూప్ సభ్యుల యొక్క అభిప్రాయం వరకు నిర్ణయం జరిగింది. గ్రూపులో ఏ ఒక్కరు డబ్బులు కట్టకపోయినా మిగిలిన 9 మంది సభ్యులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. దీనిలో దృష్టిలో ఉంచుకొని. ఇలాంటి సమస్యలు పునరావడం కాకుండా ఉండటం కోసం నిర్లక్ష్యం వహిస్తున్న కొంతమందిని తొలగించడం జరిగింది. దీనిలో భాగంగానే వల్లపు లక్ష్మి మరో ముగ్గరిని కూడా తొలగించి మరో ముగ్గురుని కొత్త వ్యక్తులను ఈ గ్రూపులో జాయిన్ చేసుకోవడం జరిగింది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఉద్దేశపూర్వకంగా తొలగించామని. గ్రూపు పై దుష్ప్రచారం చేయడం సబబు కాదని సభ్యులు వాపోయారు. గ్రూపు నిర్ణయాలలో %బిచీళీ% గానీ యానిమేటర్ గాని సిసిగానీ ఎలాంటి సంబంధం లేదు.. గ్రూపులో లావాదేవులైన. లాభనష్టాలైనా పూర్తి బాధ్యత వహించాల్సింది గ్రూపులను సభ్యులందరూ కాబట్టి గ్రూపులో సభ్యులందరూ ఐక్యమత్యంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని కాబట్టి గ్రూప్ సమస్యను ఎవరు రాజకీయం చేయొద్దని గ్రూప్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్గనైజర్.. తమ్మిశెట్టి తులసి ట్రెజరీ. టి ఈశ్వరమ్మ. వి తిరుపతమ్మ కే గణేష్ వారి బి సామ్రాజ్యం ఓ భాగ్యలక్ష్మి మస్తానమ్మ జి వెంకట నాగమ్మ ఈ వెంకటలక్ష్మి. ఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# దసరా నుంచి మెట్రో పనులు షురూ...



హైదరాబాద్ పెన్ పవర్: విశాఖ మెట్రో ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. ఈ ఏడాది అక్టోబర్‌లో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే కీలక ముందడుగు పడింది. ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ అధికారులు, మెట్రో రైలు అధికారులు విశాఖలో పర్యటించారు. మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్న ప్రాంతాలను పరిశీలించారు. మూడు కారిడార్లతో 42 స్టేషన్లతో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని డీపీఆర్ రూపొందించిన సంగతి తెలిసిందే.విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం నిర్దేశించిన ప్రాంతాలను ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులు, మెట్రో రైల్ అధికారులు సోమవారం పరిశీలించారు. అనంతరం.. ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు గురించి కీలక వివరాలు వెల్లడించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును 46.22 కి.మీ మేరకు నిర్మించనున్నట్లు తెలిపారు. విశాఖ మెట్రోలో మొత్తం 42 స్టేషన్లు ఉంటాయని వెల్లడించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు మొదటి దశ కోసం రూ.11000 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నట్లు ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి వెల్లడించారు. కొమ్మాది నుంచి కూర్మన్నపాలెం వరకూ.. మెట్రో స్టేషన్ల కోసం నిర్దేశించిన ప్రాంతాలను పరిశీలించినట్లు వెల్లడించారు.మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణ పనులను అక్టోబర్ నుంచి ప్రారంభించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఏపీ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఇదే విషయాన్ని ఇటీవల వెల్లడించారు. విశాఖ మెట్రో పనులను అక్టోబరులో ప్రారంభిస్తామని.. డబుల్ డెక్కర్ విధానంలో నిర్మించేలా డీపీఆర్ రూపొందించినట్లు నారాయణ ఇటీవల వివరించారు. మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు కన్సల్టెన్సీ నియామకం కోసం.. అమరావతి మెట్రో రైలు కార్పొరేషన్ ఏప్రిల్ నెలాఖరులో బిడ్డను కూడా ఆహ్వానించిందిమరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును మూడు కారిడార్లలో నిర్మించాలని డీపీఆర్ రూపొందించారు. మొదటి దశలో మూడు కారిడార్లలో ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించారు. మొత్తం 46.22 కి.మీ. మేరకు 42 స్టేషన్లతో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మించాలని ప్రతిపాదించారు. విశాఖ స్టీల్ ప్లాంటు-కొమ్మాది కూడలి వరకు ఒక కారిడార్ నిర్మించనున్నారు. ఈ కారిడార్ 34.40 కి.మీ మేర ఉండనుంది. ఈ కారిడార్‌లో 29 మెట్రోస్టేషన్లు ప్రతిపాదించారు. అలాగే గురుద్వారా నుంచి పాత పోస్టాఫీసు వరకు రెండో కారిడార్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ కారిడార్‌లో 5.07 కి.మీ.లలో 6 స్టేషన్లు ఉండనున్నాయి. తాటిచెట్లపాలెం - చినవాల్తేరు 6.75 కిలోమీటర్ల మేరకు మూడో కారిడార్ నిర్మించనున్నారు. ఈ కారిడార్‌లో 7 మెట్రో స్టేషన్లు ఉండనున్నాయి.అలాగే విశాఖ మెట్రో ప్రాజెక్టులో ఐదు ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు కూడా ఉండనున్నాయి. రెండు, మూడు ప్రాంతాలను కలుపుతూ ఐదు చోట్ల ఈ ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఎన్ఏడీ కూడలి, తాటిచెట్లపాలెం, గురుద్వారా కూడలి, మద్దిలపాలెం, హనుమంతవాక కూడలి వద్ద ఈ సమీకృత మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఇక విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు కోసం కేంద్రం అందించే సహకారంతో పాటుగా.. బ్యాంకుల నుంచి రుణం సేకరించనున్నారు. ఆందులో భాగంగానే ఏడీబీ ప్రతినిధులు సోమవారం విశాఖలో పర్యటించారు.

# కమలం క్యాడర్ లో నిరుత్సాహం

## నమ్ముకున్న వాళ్లకు రాని పదవులు

**విజయవాడ, జూన్ 12, (న్యూస్ పల్స్):** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు పురంధ్రేశ్వరిపై వత్తిడి పెరుగుతున్నట్లుంది. ఒకవైపు కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ బీజేపీ నేతలకు అన్యాయం చేస్తుందన్న పార్టీలో అందరి నోటా వినిపిస్తున్న మాట. కేంద్ర నాయకత్వంపైనా, ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబుపైన వత్తిడి తెచ్చి ఎక్కువ పదవులను రాబట్టుకునేలా ప్రయత్నించడంలో పురంధ్రేశ్వరి విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పురంధ్రేశ్వరి పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలను చేపట్టిన తర్వాత మొన్నటి ఎన్నికల్లోనూ తక్కువ స్థానాలను పొత్తులో భాగంగా తీసుకున్నారని, అదే సమయంలో నామినేటెడ్ పదవుల విషయంలోనూ అన్యాయం చేస్తున్నా పెదవి విప్పడం లేదని కొందరు నేతలు అంటున్నారు. బీజేపీకి కేటాయించిన నాలుగైదు పోస్టుల్లోనూ తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చి బీజేపీలో చేరిన వాళ్లకు మాత్రమే నామినేటెడ్ పదవులు దక్కుతున్నాయని, బీజేపీలో తొలి నుంచి ఉన్నవారికి, పార్టీలో సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న వారికి పదవులు ఇప్పించుకోవడంలో చిన్నమ్మ ఫెయిల్ అయ్యారని సొంత పార్టీ నేతలేఅంటున్నారు. సామాజికవర్గం కోణంలో కూడా పదవుల పంపిణీ బీజేపీకి కేటాయించిన విషయంలో జరగలేదని అంటున్నారు. రాజ్యసభ, ఎమ్మెల్సీ పదవుల విషయంలో కేంద్రపార్టీ నాయకత్వం తొలి నుంచి పార్టీలో ఉన్నవారికి పదవులు ఇస్తుంటే, నామినేటెడ్ పదవులు మాత్రం ఇతరపార్టీల నుంచి వచ్చిన వారికి ఇవ్వడమేంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. తన ప్రమేయం ఏమీ లేదని... పురంధ్రేశ్వరి అయితే నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలోనూ తన ప్రమేయం ఏమీ లేదని చెబుతున్నారు. కేవలం కేంద్ర నాయకత్వం సూచన మేరకే అన్ని పదవుల భర్తీ జరుగుతుందని చెబుతున్నారు. పురంధ్రేశ్వరి రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ తన ప్రమేయం లేకుండానే నేరుగా టీడీపీ నాయకత్వం కేంద్రంలోని పెద్దలతో మాట్లాడి పదవులను భర్తీ చేస్తున్నారని అంటున్నారు. బీజేపీ నాయకులు మాత్రం తమకు పదవులు దక్కకపోవడానికి కారణం పురంధ్రేశ్వరిమెతకవైఖరి అని చెబుతున్నారు. పట్టుబట్టే నైజం లేకపోవడం వల్లనే చాలా పదవులు తమకు రాకుండా కోల్పోవాల్సి వస్తుందని, ఇకనైనా త్వరలో భర్తీ కానున్న పోస్టుల్లో బీజేపీ నేతలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని చిన్నమ్మపై వత్తిడి తెచ్చేందుకు కొందరు నేతలు సిద్ధమవుతున్నారు.

# వైజాగ్ నుంచి నేరుగా అబుదాబి

**విశాఖపట్టణం, జూన్ 12, (న్యూస్ పల్స్):** ఆంధ్రప్రదేశ్ నుండి విదేశాలకు కనెక్టివిటీని పెంచేందుకు విశాఖపట్నం-అబుదాబి మధ్య విమాన సర్వీసులు ఈ నెల 13 నుండి ప్రారంభం కానున్నాయి. ఇండిగో ఎయిర్‌లైన్స్ ఈ సేవలను వారానికి నాలుగు రోజులు నడపనుంది. జూన్ 15 నుండి విశాఖపట్నం-భువనేశ్వర్ మధ్య కూడా విమాన సర్వీసు ప్రారంభమవుతుంది. విజయవాడ-బెంగళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. జులై 2 నుండి విజయవాడ నుండి కర్నూలుకు ఇండిగో విమాన సర్వీసును ప్రారంభించనుంది.ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు కనెక్టివిటీలో మరో ముందడుగు పడింది. విశాఖపట్నం-అబుదాబి మధ్య అంతర్జాతీయ విమాన సేవలు ప్రారంభంకానున్నాయి. ఈ నెల 13 (శుక్రవారం) నుంచి ప్రారంభించనున్నట్లు ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రతినిధులు తెలిపారు. విశాఖపట్నం-అబుదాబి మధ్య నడిచే ఈ విమానం సోమ, బుధ, శుక్ర, ఆదివారాల్లో (వారానికి నాలుగు రోజులు). విశాఖ విమానాశ్రయం నుంచి ఉదయం 9.45 గంటలకు బయల్దేరి వెళుతుందని పేర్కొన్నారు. ఈ విమానం తిరుగు ప్రయాణంలో అబుదాబి నుంచి అదే రోజు మధ్యాహ్నం 2.35 గంటలకు బయల్దేరి విశాఖపట్నంకు చేరుకుంటుందని తెలిపారు.అలాగే విశాఖపట్నం-భువనేశ్వర్ మధ్య విమాన సర్వీసు జూన్ 15 నుంచి ప్రారంభంకానుంది. ఈ విమానం మధ్యాహ్నం 1.55కి విశాఖపట్నం చేరుకొని తిరిగి 2.25కి భువనేశ్వర్‌కు వెళ్తుంది అన్నారు. ఇటు జూన్ 2 నుంచి విజయవాడ-బెంగళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. మరోవైపు ఇండిగో విమానయాన సంస్థ జులై 2 నుంచి విజయవాడ నుంచి కర్నూలుకు విమాన సర్వీసును ప్రారంభించనుంది. దక్షిణ భారత సేల్స్ డైరెక్టర్ సౌరభ్ సచ్‌దేవా ఈ విషయాన్ని తెలిపారు.విజయవాడ నుంచి దుబాయ్, సింగపూర్‌లకు కూడా విమాన సర్వీసులు నడపాలని ఏపీ ఛాంబర్స్ కోరింది. గతంలో సింగపూర్‌కు ఇండిగో విమానాలు నడిపినప్పుడు మంచి స్పందన వచ్చిందని ఛాంబర్స్ గుర్తు చేసింది. ఈ విషయాన్ని సౌరభ్ సచ్‌దేవా బృందం ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కర్‌రావుతో సమావేశమైంది. గతంలో ఇండిగో సింగపూర్‌కు విమానాలు నడిపినప్పుడు 80 శాతం సీట్లు నిండాయని గుర్తు చేశారు. దుబాయ్, సింగపూర్‌లకు విమాన సర్వీసులు చాలా అవసరమన్నారు. త్వరలో ప్రారంభంకానున్న ఈ సర్వీసుల ద్వారా ఆంధ్రప్రదేశ్, ఒడిశా మధ్య సంబంధాలు బలోపేతమవుతాయన్నారు పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఈ కొత్త విమాన సర్వీసుల ద్వారా ఏపీ రాజధాని ప్రాంతాన్ని భారతదేశంలో ప్రధాన టెక్ హబ్‌లలో ఒకటైన బెంగళూరుకు అనుసంధానం కావొచ్చు అన్నారు. ఇటు విశాఖ-భువనేశ్వర్ సర్వీసుతో రెండు తూర్పు తీర నగరాల మధ్య వాణిజ్య, పర్యాటక, సాంస్కృతిక సంబంధాలు బలోపేతానికి దోహదపడుతుంది అన్నారు.

# ఏడాదిలో ఎంతో పరిణితి

హైదరాబాద్ పెన్ పవర్: నారా లోకేష్ అంటే ఒక వ్యక్తి కాదు.. శక్తి అంటున్నారు రాజకీయ ప్రత్యర్థులు. మొన్నటి వరకు రాజకీయాల తెలియవు.. సమర్థుడు కాదు అంటూ ముద్ర వేసే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు ఏం రాజకీయాలు చేస్తున్నారు రా అంటూ ప్రత్యర్థుల సైతం ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు నారా లోకేష్.ఏపీ భవిష్యత్తుతో ముడిపడిన నాయకుడు నారా లోకేష్. ఇంతింతై వటుడింతై అన్నట్లు నారా లోకేష్ తనను తాను ఆవిష్కరించుకున్నారు. ఇబ్బందులతోపాటు చిక్కుముళ్లను అధిగమించి భావి నాయకుడిగా ఏపీ రాజకీయాల్లో తనదైన ముద్ర చాటుకున్నారు. నియంతృత్వాన్ని, నిర్బంధాలను దాటుకొని తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. రాష్ట్ర మంత్రిగా, తెలుగుదేశం పార్టీని నడిపించే సైనికుడిగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. టీడీపీని నడిపించే భావి నాయకుడిగా పార్టీలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకోగలిగారు. ప్రభుత్వంలో సైతం కీలక పాత్ర పోషిస్తూ.. ప్రజలకు సుపరిపాలన అందిస్తూ.. నిజమైన నాయకుడు ఇలా ఉండాలి అనే మాదిరిగా ప్రత్యర్థుల నుంచి సైతం అభినందనలు అందుకున్న నేత నారా లోకేష్.నారా లోకేష్ అంటే ఒక వ్యక్తి కాదు.. శక్తి అంటున్నారు రాజకీయ ప్రత్యర్థులు. మొన్నటి వరకు రాజకీయాలు తెలియవు.. సమర్థుడు కాదు అంటూ ముద్ర వేసే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు ఏం రాజకీయాలు చేస్తున్నారు రా అంటూ ప్రత్యర్థుల సైతం ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు నారా లోకేష్. ప్రస్తుతం రెడ్ బుక్ క్రియేటర్ గా ప్రతిపక్ష పార్టీలకు బ్రాండ్ అంబాసిడర్ గా మారిపోయారు లోకేష్. లోకేష్ 1.0 ఒక ఎత్తు.. 2.0 అన్నది మరో ఎత్తు అన్నట్టు విశ్వరూపం చూపిస్తున్నారు. ఈ రోజున ఆయన పార్టీలో ప్రభుత్వంలో తనదైన ముద్ర వేసుకున్నారు. తండ్రి చంద్రబాబును అనుసరిస్తూనే పొలిటిక్స్ లో తనకంటూ ఒక కొత్త వరవడిని సృష్టించుకున్నారు. తండ్రి ఐటీ అంటే కుమారుడు వాట్సాప్ గవర్నెన్స్ ని తెచ్చారు. ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుదుతున్నారు.నారా లోకేష్ ను నిశితంగా పరిశీలిస్తే ఆయన మెచ్యూరిటీ లెవెల్స్ గణనీయంగా పెరిగాయి అని ఒప్పుకోక తప్పని పరిస్థితి. ఆయన ప్రభుత్వ మంత్రిత్వ శాఖల పట్ల పూర్తి అవగాహనతో ఉన్నారు. లోకేష్ ప్రసంగాలు కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. అందుకే తెలుగుదేశంలో భావి నాయకుడిగా లోకేష్ కీర్తించబడుతున్నారు. లోకేష్ ఇంటా గెలిచారు.. రచ్చ కూడా గెలుస్తున్నారు. అటు బిజెపి అగ్రనాయకత్వం సైతం లోకేష్ విషయంలో సానుకూలత ప్రదర్శిస్తోంది. ఏ నోటితో అయితే లోకేష్ వారసత్వ రాజకీయం పై మాట్లాడారో.. అదే నరేంద్ర మోడీ ప్రత్యేకంగా పిలిచారంటే లోకేష్ పరిమితి ఏ స్థాయిలో పెరిగిందో గుర్తుచేసుకోవాలి. ఒక్కమాటలో చెప్పాలంటే లోకేష్ టిడిపి భావి నాయకుడు. అందులో ఎంతవరకు అనుమానం లేదు. కానీ ఆయన కూటమిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న తీరు మాత్రం అభినందనలు అందుకుంటుంది.

# 16 గజాల్లో 3 అంతస్తులా.. కూల్చేయండి

హైదరాబాద్ పెన్ పవర్: 16 గజాల స్థలంలో మూడంతస్తుల భవనం నిర్మిస్తుండటం పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులో చర్చనీయాంశమైంది. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి వెళ్లినప్పుడు ఈ నిర్మాణం చూసి ఆశ్చర్యపోయారు. అనుమతులు లేకుండా కడుతున్నారని తెలుసుకుని వెంటనే కూల్చివేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. తక్కువ స్థలంలో ఇంత పెద్ద నిర్మాణం ఎంతవరకు సురక్షితమని ప్రజలు అనుకుంటున్నారు.16 గజాల స్థలంలో మూడు అంతస్తుల భవనం కట్టడం సాధ్యమా.. నో డౌట్ అసాధ్యమనే సమాధానం వస్తుంది. కానీ ఓ వ్యక్తి మాత్రం 16 గజాల స్థలంలో మూడంతస్తుల భవనాన్ని నిర్మించాడు. ఏం జరిగిందని ఆరా తీస్తే ఆసక్తికర విషయాలు తెలిశాయి.. ఈ భవనం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ప్రాతినిధ్యం వహిస్తున్న పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలో నిర్మించడం విశేషం. పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులో 16 గజాల స్థలంలో ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు.. దీనిని చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి ఆ ప్రాంతానికి వెళ్లారు.. ఈ భవనాన్ని చూసి షాకయ్యారు.



అనుమతులు లేకుండా కడుతున్నారని తెలుసుకుని పంచాయతీ కార్యదర్శిని వెంటనే కూల్చివేయాలని ఆదేశించారు.పాలకోడేరు మంగయ్య చెరువు సమీపంలో చిన్న స్థలంలో ఈ భవనం కడుతుండటం చర్చనీయాంశమైంది. రోడ్డు పక్కన స్థలం ఉండటంతో చాలామంది ఆసక్తిగా చూస్తున్నారు. ఈ క్రమంలోనే రఘురామ కంటపడింది. స్థానికులు అనుమతులు తీసుకోలేదని చెప్పడంతో డిప్యూటీ స్పీకర్ సీరియస్ అయ్యారు. పంచాయతీ కార్యదర్శిని పిలిచి.. ఆ భవనాన్ని అనుమతి లేకుండా నిర్మిస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.. ఆ భవనాన్ని కూల్చివేయాలని ఆదేశించారు. దీంతో ఈ భవనం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అంత తక్కువ స్థలంలో మూడు అంతస్తులు నిర్మించడం అంత సేఫ్ కాదంటున్నారు.హైదరాబాద్‌లో కూడా ఓ వ్యక్తి 8 గజాల్లో రెండు అంతస్తుల భవనాన్ని నిర్మించి అందరికి షాకిచ్చాడు. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం కుంట్లూరులో ఒక వ్యక్తి తన స్థలాన్ని ప్లాట్లుగా అమ్మారు. అందులో 8.8 గజాల స్థలం మిగిలింది.. ఆ స్థలంలో రెండు అంతస్తుల ఇల్లు కట్టి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇది ఒక ప్రహరీలా కనిపిస్తున్నా, రెండంతస్తుల ఇల్లు. ఆ స్థలం ముందు భాగంలో 6 అడుగులు, వెనుకకు వెళ్లేసరికి 2 అడుగులు వెడల్పు ఉంది. పొడవు మాత్రం 20 అడుగులు ఉంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో చిన్న ఆఫీసును, పైన బాత్రూమ్ అటాచ్ చేసిన రూమ్‌ను అద్దెకు ఇచ్చాడు. ఇలా ప్రతి గజాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

# వన్ ఇయర్ లో ఏం చేశారంటే...

హైదరాబాద్ పెన్ పవర్: ఏపీలో కూటమి అధికారంలోకి రాగానే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ఫోకస్ పెట్టింది.. రాజధాని అమరావతి, పోలవరం, రోడ్లకు మరమ్మతులతో పాటుగా సూపర్ సిక్స్‌లో భాగంగా వరుసగా పథకాలను అమలు చేస్తోంది. పింఛన్ డబ్బుల్ని రూ.4వేలకు పెంచారు.. డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి నిర్ణయాలు తీసుకున్నారు. పంచాయతీలకు నిధులు, గ్రామాల్లో రోడ్లు, రైతులకు సాయం, ఉద్యోగాల భర్తీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. రాజధాని అమరావతి పనులు మళ్లీ మొదలయ్యాయి.. పోలవరం ప్రాజెక్టుకు మళ్లీ పనులు మొదలయ్యాయి. కూటమి ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి రూ.990 కోట్ల నిధులు ఇచ్చింది. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే 4 వేల కిలోమీటర్ల రోడ్లు వేసింది.కూటమి ప్రభుత్వం ఒక్కరోజులో 13,218 గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా 20 వేలకు పైగా గ్రామీణ పేదలకు మినీ గోకులాలు నిర్మించారు. పశువుల దాహార్తి తీర్చేందుకు గ్రామాల్లో 20 వేల నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. అనకాపల్లి జిల్లాలో రూ.1.85 లక్షల కోట్లతో %బీపీజీ% గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు, శ్రీసిటీలో రూ.5 వేల కోట్లతో %టాటా% ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ, రూ.65 వేల కోట్లతో రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు, అనకాపల్లిలో రూ.1.35 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రామాయపట్నంలో రూ.96,862 కోట్లతో %బీపీసీఎల్% రిఫైనరీ, రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో %ఎమ్ఎస్ఎమ్ఈ% పార్కుల ఏర్పాటు దిశగా అడుగులుపడుతున్నాయి. ఇలా భారీగా పెట్టుబడులు వచ్చాయి.ఎన్డీఏలో టీడీపీ ముఖ్యమైన భాగస్వామిగా ఉండటంతో కేంద్రం రాష్ట్రానికి సహాయం చేస్తోంది. చంద్రబాబు నాయుడు ఈ అవకాశాన్ని రాష్ట్ర అభివృద్ధి కోసం పూర్తిగా ఉపయోగించుకుంటున్నారు. రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.11,400 కోట్లు సాధించారు. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికవాడలకు కేంద్రం రూ.5 వేల కోట్లు ఇచ్చింది.విశాఖకు రైల్వే జోన్ మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులు మొదలయ్యేలా చూసింది. రూ.72 వేల కోట్ల హైవే ప్రాజెక్టులు, రూ.70 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టు పనులకు కేంద్రం అనుమతి ఇచ్చింది. రూ.2245 కోట్లతో అమరావతికి 57 కిలోమీటర్ల రైల్వే లైన్ మంజూరు చేసింది.మిగిలిన



పథకాల విషయానికి వస్తే.. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తోంది. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశారు.. మత్స్యకారుల సేవ పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించారు.. 21 ప్రధాన దేవాలయాల్లో నిత్య అన్నదాన పథకాన్ని తీసుకొచ్చారు. ఈ నెలలోనే "అన్నదాత సుఖీభవ" పథకాన్ని కూడా అమలు చేయనున్నారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలులోకి తెచ్చారు. ఇవాళ "తల్లికి వందనం" నిధులు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలులోకి రానుంది. అంతేకాదు %ప్రజాదర్బార్% గవర్నెన్స్ మన మిత్ర ద్వారా 350 రకాల సేవలు అందిస్తున్నారు. దేవాలయాల్లో నాయి బ్రాహ్మణుల వేతనాలను రూ.25 వేలకు పెంపు.. చేనేతలకు %ఉచిత% ఎత్తివేశారు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించారు.. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.వీటితో పాటుగా బీసీలకు మేలు చేసేలా 117 జీవో రద్దు చేయడంతో పాటు యాప్ ల భారం తగ్గించారు. ఉద్యోగులకు ఏడాది కాలంలో రూ.7500 కోట్లు విడుదల చేశారు. . అంగన్వాడీలు, ఆశాలకు రూ.1.5 లక్షల మేర లాభం చేకూరేలా గ్రాట్యుటీ అమలు చేశారు. పోలీసులకు రూ.213 కోట్ల సరెండర్ లీవుల సొమ్ము విడుదల చేశారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో 5 చోట్ల రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లు ఏర్పాటు చేస్తున్నారు. విశాఖలో %గూగుల్%తో ఒప్పందం చేసుకుని స్థలం కేటాయించారు. అమరావతిలో క్వాంటం వ్యాలీకి భూములు కేటాయించారు. ఇలా ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారు. ఎలాగైనా 2029 నాటికి అమరావతి, పోలవరం ప్రాజెక్టును ఓ కొలిక్కి తీసుకురావాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. కేంద్రం సహకారంతో వచ్చే నాలుగేళ్ల అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తామంటోంది కూటమి ప్రభుత్వం. ప్రధానంగా కూటమి ప్రభుత్వానికి నిధుల సమస్య వెంటాడుతుంది.. కేంద్రం సహకారంతో ముందుకు సాగుతామంటున్నారు. ఓ వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరో వైపు అభివృద్ధిని కొనసాగించాలంటే అంత ఆషామాషీ కాదు.. వచ్చే నాలుగేళ్లు ఎన్నో సవాళ్లు ఎదురవ్వడం ఖాయమనే చెప్పాలి. మరి చంద్రబాబు తనకు ఉన్న అనుభవంతో ఎలా డీల్ చేస్తారో చూడాలి.

# ఇంగ్లండ్ సిరీస్‌కు రిషబ్ పంత్ సిద్ధం.. టెస్టు జెర్సీలో మెరిసిన డైనమిక్ బ్యాటర్

- ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు రిషబ్ పంత్ ఎంపిక
- సంప్రదాయ తెల్ల జెర్సీలో ఫొటోలకు ఫోజులిచ్చిన పంత్
- కొంతకాలం తర్వాత జాతీయ జట్టులోకి పునరాగమనం
- పంత్ రాకతో భారత మిడిల్ ఆర్డర్‌కు బలం
- ఐపీఎల్ ముగియడంతో అంతర్జాతీయ క్రికెట్‌పై దృష్టి సారించిన ఆటగాళ్లు
- పంత్ ఆటతీరు సిరీస్‌లో కీలకం కానుందని అభిమానుల ఆశ



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టు డైనమిక్ వికెట్ కీపర్–బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ మరోసారి వార్తల్లో నిలిచాడు. ఇంగ్లండ్‌తో జరగనున్న ప్రతిష్ఠాత్మక టెస్టు సిరీస్‌కు అతను సన్నద్ధమవుతున్నాడు. కొంతకాలం విరామం తర్వాత జాతీయ జట్టులోకి తిరిగివచ్చిన పంత్, భారత టెస్టు జట్టు సంప్రదాయ తెల్ల జెర్సీలో కనిపించి, రాబోయే క్రికెట్ సవాలుకు తాను సిద్ధంగా ఉన్నానని, ఉత్సా హంగా ఎదురుచూస్తున్నా నని సంకేతాలిచ్చాడు .ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ కోసం టీమిండియా సన్నాహాలకు సంబంధించిన చిత్రాలు, రీల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో పంత్ పునరాగమనంపై చర్చ మరింత తీవ్రమైంది. తాజాగా బయటకొచ్చిన ఫొటోల్లో పంత్ సహా జట్టు సభ్యులందరూ టెస్టు క్రికెట్ సంప్రదాయాన్ని ప్రతిబింబించే వైట్స్ ధరించి కనిపించారు. ముఖ్యంగా పంత్ జట్టులోకి తిరిగి రావడాన్ని అభిమానులు ఎంతగానో ప్రశంసిస్తున్నారు. భారత మిడిల్ ఆర్డర్‌లో దూకుడు కీలక అనుభవం తీసుకొచ్చే ఆటగాడిగా పంత్‌ను పరిగణిస్తున్నారు. ఇటీవల ముగిసిన
ఐపీఎల్‌లో పాల్గొన్న పలువురు అగ్రశ్రేణి ఆటగాళ్లు తిరిగి జాతీయ జట్టు విధుల్లో చేరడంతో, ఇంగ్లండ్‌తో జరగబోయే ఈ టెస్టు సిరీస్‌పై అందరి దృష్టి నెలకొంది. ఐపీఎల్ నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు ఆటగాళ్లు సజావుగా మార డాన్ని ఇది సూచిస్తోంది. జట్టు సభ్యులందరూ ఒక్క చోట చేరిన తరుణంలో రిషబ్ పంత్ ప్రదర్శన కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూ స్తున్నారు. అతని విధ్వంసకర బ్యాటింగ్, చురుకైన వికెట్ కీపింగ్ సిరీస్‌లో నిర్ణయాత్మక ప్రభావం చూపుతాయని ఆశిస్తున్నారు. ఇంగ్లండ్‌తో జరగను న్న ఈ పోరు ఉత్కంఠభరితంగా సాగుతుందని అందరూ భావిస్తున్నారు.

# ఏదైనా ప్రత్యేకంగా చేయడానికి ఇదే సరైన సమయం: గౌతమ్ గంభీర్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమ్‌ఇండియా , ఇంగ్లండ్ మధ్య జూన్ 20 నుంచి అయిదు టెస్ట్‌మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. భారత జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా, రిషభ్ పంత్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్లతో సీనియర్లు లేకుండానే గిల్ సేన ఇంగ్లండ్‌తో తలపడనుంది. ఈ నేపథ్యంలో ఏదైనా ప్రత్యేకంగా చేసి తమను తాము నిరూపించుకోవడానికి యువ ఆటగాళ్లకు ఇదే సరైన సమయం అని టీమ్‌ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ అన్నాడు. 'ప్రస్తుతం మనం ఉన్న స్థితిని రెండు కోణాల్లో చూడొచ్చు. మొదటిది.. మనం ముగ్గురు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు (రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్) లేకుండా బరిలోకి దిగుతున్నాం. రెండో కోణం.. దేశం కోసం ప్రత్యేకంగా ఏదైనా చేయడానికి మన చేతుల్లో అద్భుతమైన అవకాశం ఉంది. ఈ బృందంలో.. ఆకాంక్ష, అభిరుచి, ప్రత్యేకంగా ఏదైనా చేయాలనే నిబద్ధత ఉందని నేను భావిస్తున్నాను. మనం త్యాగాలు చేస్తే.. మనం కంఫర్ట్ జోన్ల నుంచి బయటకు వస్తే.. మనం పోరాడటం ప్రారంభిస్తే.. ప్రతి సెషన్, ప్రతి గంట, ప్రతి బంతినీ మనం చిరస్మరణీయంగా మలుచుకోగలం. దాన్ని ఈరోజు నుంచే ప్రారంభించండి. దేశం కోసం ఆడటం కంటే పెద్ద గౌరవం మరొకటి లేదు' అని గంభీర్ భారత జట్టుతో అన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇంగ్లండ్ టూర్‌కు ముందు ఐపీఎల్ (%ఖూా%) మధ్యలో టెస్ట్ ఫార్మాట్‌కు తమ రిటైర్మెంట్లను కొద్ది రోజుల వ్యవధిలో ఒకరి తర్వాత మరొకరు ప్రకటించారు. అంతకుముందు ఆస్ట్రేలియా టూర్ మధ్యలో రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.

# శుభ్‌మన్ గిల్ బ్యాట్‌పై 'ప్రిన్స్'..





**హైదరాబాద్ పెన్ పవర్:** టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం శుభ్‌మన్ గిల్ భారత టెస్టు జట్టు సారథ్య బాధ్యతలు స్వీకరించాడు. జూన్ 20 నుంచి ఇంగ్లండ్, టీమ్‌ఇండియా మధ్య అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో బీసీసీఐ నిర్వహించిన ఫోటోషూట్ చిత్రాలను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ చిత్రాల్లో గిల్ బ్యాట్‌పై ఎంఆర్ఎఫ్ లోగోతో పాటు అభిమానులు ముద్దుగా పిలుచుకునే 'ప్రిన్స్' అనే ట్యాగ్ కనిపించింది.
అయితే దీనిపై సోషల్ మీడియాలో పలు విమర్శలు వస్తున్నాయి. విరాట్ కోహ్లీని అభిమానులు 'కింగ్' అని, సచిన్ తెందూల్కర్‌ను 'గాడ్' అని పిలుస్తుంటారు. కానీ వారు ఎప్పుడూ తమ బ్యాట్‌లపై ఫ్యాన్స్ ఇచ్చి ట్యాగ్‌లను ఉపయోగించలేదు. గిల్ మాత్రం 'ప్రిన్స్' అని తన బ్యాట్ మీద రాసుకున్నాడంటూ గిల్‌ను తప్పుబడుతూ కొందరు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. 'శుభ్‌మన్ గిల్‌కు స్వీయ వ్యామోహం ఎక్కువగా ఉంది. అతడి అయిదేళ్ల కెరీర్‌లో విదేశాల్లో ఒక్క సెంచరీ కూడా లేదు. టెస్ట్ యావరేజ్ 35 కన్నా తక్కువగా ఉంది. సెనా (%ూజుచీూ%)పై కూడా మంచి రికార్డు లేదు.' "సచిన్ తెందూల్కర్ తన బ్యాట్ మీద ఎప్పుడూ 'గాడ్' అని రాసుకోలేదు. అలాగే విరాట్ కోహ్లీ కూడా 'కింగ్' అనే ట్యాగ్ ఉన్న బ్యాట్‌తో ఆడలేదు. బాగా ఆడితే దిగ్గజాల నుంచే ట్యాగ్స్ వస్తాయి. కానీ సోషల్ మీడియా నుంచి కాదు" అని పలువురు క్రికెట్ అభిమానులు తమ సామాజిక మాధ్యమ ఖాతాల్లో పోస్టులు పెట్టారు.



యషికా ఆనంద్ ట్రెడిషనల్ లుక్‌లో అబ్బురపరిచింది

# ఫ్యామిలీ బ్యూటీ హార్ట్ బీట్ పెంచుతోందే!



నేచురల్ బ్యూటీలను తెలుగు ఆడియన్స్ ఏ రేంజ్ లో ఆరాదిస్తున్నారో చెప్పాల్సిన పనిలేదు. అందులో నూ సౌత్ లో తమిళ్, కర్నాటక, కేరళ నుంచి ఏ భామ లాంచ్ అయినా వాళ్లను ఆదరించడంలో ఎంతో చొరవ చూపిస్తున్నారు. ఒకప్పుడు ముంబై బ్యూటీలపై చూపించే అభిమానమంతా ఒక్కసారిగా సౌత్ భామ లపై మళ్లడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో సౌత్ భామల పోటీని ఉత్తరాది భామలు తట్టుకోలేకపోతున్నారు.ఓటీటీ సిరీస్ లనుంచి లాంచ్ అయ్యే సౌత్ భామలకు అంతే ఆదరణ దక్కుతుంది. తాజాగా 'టూరిస్ట్ ఫ్యామిలీ' లో నటించిన యోగలక్ష్మి అంతే ప్రేమను పొందుతుంది. ఓటీటీలో డబ్బింగ్ వెర్షన్ రిలీజ్ అయింది. ఈ సినిమాలో యోగక్ష్మి పాత్ర చిన్నదే అయినా కనిపించినంత సేపు అందంతో ఆకట్టుకుంది. నేచురల్ అందంతా అలరించింది. మంచి పెర్ఫార్మర్ అనిపించింది.అమ్మడి నటనకు కుర్రాళ్లంతా ఫిదా అవుతున్నారు. దీంతో ఎవరీ బ్యూటీ అంటూ ఇంటర్నెట్ సెర్చ్ చే యడం మొదలు పెట్టారు. పెద్దగా సమాచారం దొరకలేదు గానీ ఈసినిమా కంటే ముందే 'హార్ట్ బీట్', 'సింగప్నే' అనే వెబ్ సిరీస్ ల్లో నటించింది. ఈ రెండు సిరీస్ లు పెద్దగా ఆడలేదు. ఈ మధ్యనే యూట్యూబ్ లో రిలీజ్ అయిన 'మ్యాచ్ ఫిక్సింగ్' అనే షార్ట్ ఫిల్మ్ లో నటించింది.అంతకు మించి ఈ బ్యూటీకి సంబంధించిన సమాచారం లేదు. కానీ నటిగా మంచి ఫ్యూచర్ కనిపిస్తుంది. అమ్మడి ట్యాలెంట్ ను గుర్తించి చాలామంది అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది. ఇన్ స్టాలో మాత్రం కొన్ని ఫోటోలు..వీడియోలు వైరల్ అవుతున్నాయి.



చిత్రాంగద సింగ్ యొక్క అద్భుతమైన Instagram ఫోటోలు ఉత్సాహాన్ని రేకెత్తించాయి!

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com